


# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

శనివారం,
నవంబరు 29, 2025

సంపుటి : 10 సంచిక :14 రంగారెడ్డి ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ పేజీలు 8 వెల 4/-



## మేం లొంగిపోతాం!

**అనంత్ దళం లొంగుబాటు సంకేతం**

మూడు రాష్ట్రాలకు లేఖ పంపిన ఎంఎంసీ జోన్ ప్రతినిధి అనంత్

కాల్పుల విరమణకై ప్రభుత్వాల సహకారం కోరిన మావోయిస్టులు

అధికారిక ప్రకటన వెలువడిన మరుసటి రోజే అనంత్ టీమ్ ఆత్మసమర్పణ

ప్రధాన స్రవంతిలోకి రావాలని నిర్ణయం

హైదరాబాద్/భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 29: మావోయిస్టు ఎంఎంసీ (మహారాష్ట్ర-మధ్యప్రదేశ్-ఛత్తీస్‌గఢ్) జోన్ కీలక నేత అనంత్ తన దళంతో కలిసి అరణ్యాన్ని విడిచి లోకజీవనంలోకి చేరేందుకు సిద్ధమని ప్రకటించాడు. జనవరి 1న ఆయుధాలు పెట్టి లొంగిపోతామని గురువారం రాత్రి విడుదల చేసిన రెండు పేజీల లేఖలో అనంత్

(మిగతా 2వ పేజీలో)

## ఉజ్వల తెలంగాణకు ఆహ్వానం

**డిసెంబర్ 8-9న భారత్ ఫ్యూచర్ సిటీలో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్**

**3,000 అంతర్జాతీయ ప్రతిష్ఠాత్మక అతిథులకు సీఎం రేవంత్ రెడ్డి ఆహ్వాన లేఖలు**

**టోనీ బ్లెయిర్ నుంచి ఆనంద్ మహీంద్ర వరకు ప్రముఖుల హాజరు ఖాయం**

**తెలంగాణ రైజింగ్-2047 విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరణ**

**ముగింపు ఘట్టానికి లియోనెల్ మెస్సీ సందడి**

**ప్రత్యేకఆకర్షణగా ఫుట్‌బాల్ మ్యాచ్**



హైదరాబాద్, నవంబర్ 28: 'ఉజ్వల తెలంగాణ నిర్మాణంలో మీరూ భాగస్వాములు కావాలి' అనే సందేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రపంచస్థాయి పెట్టుబడిదారులు, వ్యాపారవేత్తలు, ఆవిష్కారకులు, టెక్నాలజీ నేతలను ఒకే వేదికపైకి తీసుకురానుండగా, డిసెంబర్ 8%-%9 తేదీల్లో జరగబోయే తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2025 కోసం హైదరాబాద్ భారీ ఏర్పాట్లతో కళకళలాడుతోంది. నగర శివార్లలోని భారత్ ఫ్యూచర్ సిటీ ఈ ప్రతిష్ఠాత్మక సదస్సుకు ఆతిథ్యం అందించనుంది.

**సీఎం రేవంత్ పేరిట ప్రత్యేక ఆహ్వానాలు**

ఈ కార్యక్రమానికి దేశ విదేశాల నలుమూలల నుంచి దాదాపు 3 వేలమంది విశేష అతిథులను ప్రభుత్వం ఆహ్వానించింది. బ్రిటన్ మాజీ ప్రధానమంత్రి టోనీ బ్లెయిర్, పారిశ్రామిక రంగ ప్రముఖుడు ఆనంద్ మహీంద్ర, ట్రంప్ మీడియా %ు% టెక్నాలజీ గ్రూప్ డైరెక్టర్ ఎరిక్ స్విడర్, యూఏఈ రాజవంశ ప్రముఖులు, ప్రపంచవ్యాప్త సంస్థల సీఈవోలు ఈ వేడుకలో పాల్గొనబోతున్నారు. సీఎం రేవంత్ రెడ్డి వ్యక్తిగతంగా పంపిన ఆహ్వాన లేఖల్లో 'తెలంగాణ రైజింగ్-2047' లక్ష్యాలు, అభివృద్ధి దిశలో రాష్ట్రం తీసుకున్న అడుగులు వివరించారు. అంతర్జాతీయ వేదికపై తెలంగాణ ఎదుగుదల కథను ప్రదర్శించే ఉద్దేశంతో సదస్సును రూపొందించినట్లు లేఖల్లో పేర్కొన్నారు. సదస్సు సందర్భంగా పెట్టుబడులు, స్టార్టప్ ఇకోసిస్టమ్, గ్లోబల్ ఇన్నోవేషన్, భవిష్యత్తు సాంకేతికత రంగాల్లో

(మిగతా 2వ పేజీలో)



## కాళోజీ వర్సిటీ వీసీ నందకుమార్‌రెడ్డి రాజీనామా

**పీజీ మెడికల్ మూల్యాంకనంలో అవకతవకల ఆరోపణలతో వివాదం**

**విజిలెన్స్ ప్రాథమిక నివేదికలో వీసీ ప్రమేయం గుర్తింపు**

**పాలనా వైఫల్యంపై సీఎం రేవంత్ తీవ్ర అసంతృప్తి**

**అధికారుల వివరణతో అసంతృప్తిరాజీనామాకు సూచన**

**ప్రతిష్టను కాపాడేందుకు రాజీనామాననే వీసీ వివరణ**

**పూర్తి విచారణతో నిజాలు బయటపడతాయని నందకుమార్ వ్యాఖ్య**

హైదరాబాద్, నవంబర్ 28: కాళోజీ నారాయణరావు ఆరోగ్య విశ్వవిద్యాలయం వైస్ చాన్స్‌లర్ డాక్టర్ నందకుమార్ రెడ్డి శుక్రవారం తన పదవికి రాజీనామా చేశారు. ఈ మేరకు ఆయన రాజీనామా పత్రాన్ని వర్సిటీ చాన్స్‌లర్, గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు పంపారు. ఇటీవల పీజీ మెడికల్

(మిగతా 2వ పేజీలో)



## మోదీ చేతుల మీదుగా 77 అడుగుల శ్రీరామ విగ్రహ ఆవిష్కరణ

**గోవా కనకోనలో పార్టగాలి జీవోత్తం మఠం 550 ఏళ్ల వార్షికోత్సవం సందర్భంగా కార్యక్రమం**

**సాధు-సంతులతో ఆధ్యాత్మిక అనుబంధాన్ని గుర్తుచేసుకున్న ప్రధానమంత్రి**

**సంస్కృతి-సంస్కారాలతో మమేకం చేసే వేదికగా వేడుకల నిర్వహణ**

## ఏకకాలంలో 40 రైల్వే స్టేషన్ల నూతనీకరణ

::: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి



**హైటెక్ సిటీ స్టేషన్‌లో అభివృద్ధి పనుల పరిశీలన**

**ప్రతి రోజు 5,400 ప్రయాణికులకు సేవల విస్తరణ**

**సంక్రాంతికి 16 ప్రత్యేక రైళ్ల నిలుపు నిర్ణయం**

**కొమురవెల్లి స్టేషన్ నిర్మాణం పూర్తికి చేరువ**

**ఎంఎంటీఎస్ రెండో దశను యాదాద్రి వరకు విస్తరణ**

## కేసీఆర్ దీక్ష నాటకం మాత్రమే

::: మహేశ్‌కుమార్‌గౌడ్



**దీక్షా దివస్ పేరుతో బీఆర్ఎస్ కొత్త ప్రదర్శన**

**నిమ్స్‌లో ఫ్లూయిడ్స్ తీసుకున్నారని టీపీసీసీ ఆరోపణ**

**తెలంగాణ సోనియా గాంధీ చలవతోనే సాధ్యం అయిందన్న వ్యాఖ్య**

**స్థానిక ఎన్నికల్లో కూడా బీఆర్ఎస్ గల్లంతే అని భవిష్యవాణి**

**కోమటిరెడ్డిపై కైలాష్ వ్యాఖ్యలు పాతవని స్పష్టీకరణ**



## డిసెంబర్ 4-5 తేదీల్లో భారత్ రానున్న పుతిన్

## గ్లోబల్ సదస్సుకు భారీ ఏర్పాట్లు

**డిసెంబర్ 8-9న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్**

**3 వేల మంది జాతీయ-అంతర్జాతీయ ప్రముఖులకు ఆహ్వానాలు**

**రాష్ట్ర చరిత్రలోనే ప్రతిష్ఠాత్మక వేదికగా తీర్చిదిద్దే ప్రణాళిక**

**సీఎం రేవంత్ స్వయంగా ప్రముఖులను ఆహ్వానిస్తున్న వేడుక**

**టోనీ బ్లెయిర్ నుండి మహీంద్రా వరకూ విశిష్ట అతిథుల రాక**

**సదస్సు ముగింపులో మెస్సీ ప్రత్యేక మ్యాచ్ ఆకర్షణ**






## పంచాయతీ ఎన్నికల్లో జోక్యం సరైంది కాదు

: తెలంగాణ హైకోర్టు

జీవో 46 నిలిపివేతకు ధర్మాసనం నిరాకరణ

50% రిజర్వేషన్ పరిమితి రాజ్యాంగబద్ధమే అని స్పష్టం

ప్రక్రియ మొదలైన తర్వాత జోక్యం చేయలేమని అభిప్రాయం

ప్రతివాదులకు కౌంటర్ దాఖలు చేయాలన్న కోర్టు ఆదేశం

తదుపరి విచారణకు 8 వారాల వాయిదా

# ఏకకాలంలో 40 రైల్వే స్టేషన్ల నూతనీకరణ

హైదరాబాద్, నవంబర్ 28: తెలంగాణలో రైల్వే అభివృద్ధి గత కొన్నేళ్లుగా వేగమందిందని కేంద్రమంత్రి జి. కిషన్‌రెడ్డి అన్నారు. రైల్వే లైన్ల విస్తరణతో పాటు స్టేషన్ల ఆధునికీకరణపై కేంద్రం ముఖ్యంగా దృష్టిసారించిందని చెప్పారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా ఏకకాలంలో 40 రైల్వే స్టేషన్ల పునరుద్ధరణ కొనసాగుతోందని వెల్లడించారు. శుక్రవారం హైటెక్ సిటీ రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులను పరిశీలించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ స్టేషన్ ద్వారా రోజుకు 62 సబర్బన్ మరియు ఎంఎంటీఎస్ రైళ్లు నడుస్తున్నాయని, హైదరాబాద్, నాంపల్లి, సికింద్రాబాద్, బోరబండ, ఫలక్‌నుమా వంటి స్టేషన్లతో మంచి కనెక్టివిటీ ఉందని వివరించారు. అభివృద్ధి పనులు పూర్తయ్యాక ప్రయాణికులకు మరింత సౌకర్యం, మరింత కనెక్టివిటీ లభిస్తుందని చెప్పారు. స్టేషన్ ద్వారా రోజుకు 5,400 మంది ప్రయాణికులు సేవలు పొందుతున్నారని తెలిపారు. సంక్రాంతి పండుగ సందర్భంగా వివిధ ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికుల సౌకర్యార్థం 16 ప్రత్యేక రైళ్లు హైటెక్ సిటీలో నిలవనున్నాయి అని వెల్లడించారు. కొమురవెల్లి రైల్వే స్టేషన్ నిర్మాణం పూర్తికి దగ్గరలో ఉందని, భక్తుల ప్రయాణ సౌలభ్యం కోసం త్వంలో ప్రారంభించనున్నట్టు తెలిపారు. అలాగే, ఎంఎంటీఎస్ సెకండ్ ఫేజ్‌ను యాదాద్రి వరకు విస్తరించేందుకు కేంద్రం నిర్ణయం తీసుకున్నట్టు పేర్కొన్నారు. కాజీపేటలో జరుగుతున్న రైల్వే మల్టీ-మ్యాన్యుఫాక్చరింగ్ యూనిట్ పనులను శనివారం పరిశీలించనున్నట్టు తెలిపారు. ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, సౌత్ సెంట్రల్ రైల్వే జీఎం సంజయ్‌కుమార్ శ్రీవాత్సవ పాల్గొన్నారు.





# మేం లొంగిపోతాం!

వెల్లడించాడు. తాజా ప్రకటన మూడు రాష్ట్రాల ప్రభుత్వాలకూ పెద్దస్పందన రాబట్టగా, లేఖ బయటకు వచ్చిన మరుసటి రోజే అనంత్ టీమ్ మహారాష్ట్రలో లొంగిపోవడం ప్రత్యేకంగా నిలిచింది. జనవరి 1 వరకు ఎక్కడా ఎన్‌కౌంటర్లు, అరెస్టులు జరగకూడదని, సహచరులతో సంప్రదింపులు సాగించే సమయం ఇవ్వాలని అనంత్ తన లేఖలో పేర్కొన్నాడు. మూడు రాష్ట్రాల ముఖ్యమంత్రులు దేవేంద్ర ఫడ్నవీస్ (మహారాష్ట్ర), విష్ణుదేవ్ సాయ్ (ఛత్తీస్‌గఢ్), మోహన్ యాదవ్ (ఎంపీ)కు ఉద్దేశించి రాసిన ఈ లేఖలో “శాంతియుత లొంగుబాటుకు అనుకూల వాతావరణం అవసరం” అని స్పష్టం చేశాడు. జోన్‌లో విడిపోయి ఉన్న మావోయిస్టులు పరస్పరంగా మాట్లాడుకునేందుకు ప్రత్యేక రేడియో ఫ్రీక్వెన్సీని కూడా ప్రకటించాడు.

**మహారాష్ట్రలో మొదటి అడుగు అనంత్‌తో పాటు 11 మంది లొంగుబాటు**

శుక్రవారం ఉదయం ఎంఎంసీ స్పెషల్ జోనల్ కమిటీకి చెందిన అనంత్‌తో పాటు మరో 11 మంది అడవిని విడిచి మైదానం వైపు నడక మొదలుపెట్టారు. ముందుగా ఒక స్థానిక జర్నలిస్ట్ ద్వారా మహారాష్ట్ర పోలీసు ఉన్నతాధికారితో ఫోన్‌లో మాట్లాడి లొంగుబాటు ప్రక్రియకు హామీ పొందిన అనంతరం వారు గోండియా పోలీసుల ముందు ఆత్మసమర్పణ చేశారు. నిర్బంధం పెరగడం, భారీ ఆపరేషన్లు ఎదురవడం వల్లే తాము అరణ్య జీవితం ముగించాల్సి వచ్చిందని అనంత్ పేర్కొన్నాడు. హిడ్మా తరువాత ఎదిగిన మరో కీలక నేత రణదీర్ ఇంకా అడవిలోనే ఉన్నాడని, అతడూ సాధారణ జీవితం వైపు అడుగు వేయాలని అభిలషించాడు. ఎంఎంసీకి ఇన్‌చార్జి అయిన అనంత్ అసలు గుర్తింపు విషయమై చర్చలు నడుస్తున్నాయి. అతడు కరీంనగర్ జిల్లాకు చెందిన బత్తుల కాశీరామ్ అనే వ్యక్తి కావొచ్చన్న వార్తలు వెలుగులోకి వస్తున్నాయి.

# గ్లోబల్ సదస్సుకు భారీ ఏర్పాట్లు

**డిసెంబర్ 8-9న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్**

**3 వేల మంది జాతీయ-అంతర్జాతీయ ప్రముఖులకు ఆహ్వానాలు**

**రాష్ట్ర చరిత్రలోనే ప్రతిష్టాత్మక వేదికగా తీర్చిదిద్దే ప్రణాళిక**

**సీఎం రేవంత్ స్వయంగా ప్రముఖులను ఆహ్వానిస్తున్న వేడుక**

**టోనీ బ్లెయిర్ నుండి మహీంద్రా వరకూ విశిష్ట అతిథుల రాక**

**సదస్సు ముగింపులో మెస్సీ ప్రత్యేక మ్యాచ్ ఆకర్షణ**




హైదరాబాద్, నవంబర్ 28: డిసెంబర్ 8, 9 తేదీల్లో జరుగనున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్%-%2025ను ప్రభుత్వం అప్రతిహతంగా నిర్వహించేందుకు భారీ ఏర్పాట్లు ప్రారంభించింది. ప్రపంచవ్యాప్తంగా పేరుపొందిన పారిశ్రామికవేత్తలు, టెక్నాలజీ దిగ్గజాలు, వ్యాపార నాయకులు, స్టార్టప్ వ్యవస్థాపకులు వంటి సుమారు 3 వేల మంది ప్రముఖులను ఆహ్వానించేలా ప్రభుత్వం సిద్ధమైంది. రాష్ట్ర చరిత్రలో ఇంత విస్తారంగా, అంతర్జాతీయ ప్రాధాన్యతతో సదస్సు నిర్వహించాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రపంచ పెట్టుబడులను ఆకర్షించే లక్ష్యంతో, తెలంగాణ అభివృద్ధి దిశను ప్రపంచ వేదికపై ప్రదర్శించే సంకల్పంతో ఈ సదస్సుకు ప్రత్యేక శ్రద్ధ పెట్టుతున్నారు. సదస్సుకు ఇప్పటికే పలువురు ప్రపంచ ప్రఖ్యాత వ్యక్తులు హాజరవడానికి అంగీకరించారు. బ్రిటన్ మాజీ ప్రధాని టోనీ బ్లెయిర్, ట్రంప్ మీడియా అండ్ టెక్నాలజీ గ్రూప్ డైరెక్టర్ ఎరిక్ స్విడర్, పారిశ్రామిక దిగ్గజం ఆనంద్ మహీంద్రా, యూఏఈ రాయల్ ఫ్యామిలీ సభ్యులు ప్రధాన అతిథులుగా రానున్నారు. అలాగే, డ్యూచ్ సె గ్రూప్ హెడ్ లుడ్విగ్ హెయిన్జెల్మాన్, ఎన్రిషన్ సంస్థ వ్యవస్థాపకుడు డబ్ల్యు విన్‌స్టన్, మాండల్ వైల్డ్ లైఫ్ గ్రూప్ సీఈఓ బెనెట్ నియో తదితరులు కూడా పాల్గొననున్నారు. సీఎం రేవంత్ స్వయంగా పలు రంగాల ప్రముఖులకు ఆహ్వాన పత్రాలు పంపుతూ సదస్సు ప్రాముఖ్యతను తెలియజేస్తున్నారు. ‘వికసిత్ భారత్ 2047’ లక్ష్యాలకు అనుగుణంగా రూపొందించిన తెలంగాణ రైజింగ్ 2047 రోడ్‌మ్యాప్‌ను ప్రపంచ వేదికపై పరిచయం చేయడం ఈ సదస్సు ప్రధాన ఉద్దేశం. విభిన్న దేశాల ప్రతినిధులకు పంపిన ప్రభుత్వ ఆహ్వానంలో “ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక రంగాల సమగ్ర అభివృద్ధికి తెలంగాణ కొత్త దిశను రూపొందించింది. ఈ ప్రయాణానికి మీరు సహయాత్రికులుగా తప్పకుండా రండి” అని పేర్కొన్నారు. పలుదేశాల నుంచి అనుకూల ప్రతిస్పందనలు ఇప్పటికే స్వీకరించామని సీఎంఓ వెల్లడించింది. రెండు రోజుల గ్లోబల్ సమ్మిట్ అనంతరం, డిసెంబర్ 13న ప్రపంచ ఫుట్‌బాల్ స్టార్ లయోనెల్ మెస్సీ హైదరాబాద్‌కు రానున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక ఫుట్‌బాల్ మ్యాచ్ ఏర్పాటు చేయనుండగా, ఇది గ్లోబల్ సమ్మిట్‌కు ముగింపు ఘట్టంగా నిలిచేలా ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది.

# డిసెంబర్ 4-5 తేదీల్లో భారత్ రానున్న పుతిన్

## మోదీ-పుతిన్ సమావేశం నేపథ్యంలో కీలక ఒప్పందాలపై ఆసక్తి

## వాణిజ్యం, రక్షణ, ఇంధనం రంగాల్లో నూతన అడుగులపై చర్చలు

న్యూఢిల్లీ, నవంబర్ 29: భారత్-రష్యా ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేయనున్న కీలక పరిణామంగా రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ వచ్చే నెల 4, 5 తేదీల్లో న్యూఢిల్లీ పర్యటించనున్నారు. భారత్-రష్యా వార్షిక సదస్సులో పాల్గొని, ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో విస్తృత చర్చలు జరపబోతున్నారని విదేశాంగ శాఖ శుక్రవారం అధికారిక ప్రకటనలో వెల్లడించింది. ప్రస్తుత భౌగోళిక రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో పుతిన్ పర్యటనకు అంతర్జాతీయంగా కూడా విశేష దృష్టి చేరింది. ఇరుదేశాల వ్యూహాత్మక సహకారానికి ఈ సమావేశం కొత్త దిశనిచ్చే అవకాశం ఉందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. వాణిజ్యం, పెట్టుబడులు, హైటెక్ రంగం, ఇంధనం, రక్షణ సహకారం వంటి విభాగాల్లో కొత్త నిర్ణయాలు వెలువడే అవకాశముందని ప్రభుత్వ వర్గాలు సూచిస్తున్నాయి. సమావేశం అనంతరం జాయింట్ స్టేట్‌మెంట్ విడుదల చేయడానికి ఇరు దేశాలు సిద్ధమవుతున్నట్లు సమాచారం. కొన్ని రంగాల్లో సరికొత్త ఒప్పందాలకు గ్రీన్ సిగ్నల్ లభించే అవకాశం ఉందని భావిస్తున్నారు. రూపీ-రూబల్ లావాదేవీలను విస్తరించడం, ఇంధన దిగుమతులపై సౌకర్యాలు కల్పించడం, పౌర అణుశక్తి విభాగంలో భాగస్వామ్యాన్ని గాఢం చేయడం వంటి అంశాలు చర్చల్లో ప్రాధాన్యం సంతరించుకోనున్నాయి. గత కొన్నిమాసాలుగా తగ్గిన రష్యా చమురు దిగుమతులపై కూడా ఇరు దేశాలు అవగాహనకు రావచ్చని భావిస్తున్నారు. రష్యా నుంచి ముడి చమురుపై మరిన్ని డిస్కౌంట్లు ప్రకటించే అవకాశం ఉందనే ఊహాగానాలు దౌత్య వర్గాల్లో వినిపిస్తున్నాయి. రష్యా తన చమురు ఎగుమతులను పెంచాలని భావించడం, భారత్ భారీ మార్కెట్ అవడం ఈ చర్చలకు ప్రత్యేక ప్రాధాన్యం కల్పిస్తోంది. రక్షణ రంగంలో భాగంగా ఉపరితలం నుండి గాల్లోకి ప్రయోగించే ఎస్-400 క్షిపణి వ్యవస్థల అదనపు కొనుగోలు అంశం కూడా మోదీ-పుతిన్ చర్చల్లో ప్రస్తావనకు వచ్చే అవకాశం ఉందని అధికార వర్గాలు సూచిస్తున్నాయి. రష్యా నుంచి అత్యాధునిక ఆయుధాల కొనుగోలుపై భారత్ మళ్లీ దృష్టి పెట్టినట్లు సమాచారం.



**రాష్ట్రపతి భవన్‌లో ప్రత్యేక విందు**

పుతిన్ పర్యటన సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆయన గౌరవార్థం విందు ఏర్పాటు చేయనున్నారు. ఇరుదేశాల పరస్పర ప్రయోజనాలకు అనుగుణంగా ప్రాంతీయ, అంతర్జాతీయ పరిణామాలపై నేతలు లోతైన చర్చలు జరపనున్నట్లు దౌత్య వర్గాలు చెబుతున్నాయి. 2014 తర్వాత భారత్-అమెరికా సంబంధాల్లో బలహీనతలు కనిపిస్తున్న తరుణంలో పుతిన్ పర్యటన జరగడం ప్రత్యేక చర్చనీయాంశంగా మారింది. ఇరుదేశాల అనుబంధంలో కొత్త శక్తి, కొత్త దిశ లభించే అవకాశం ఉందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# ఉజ్వల తెలంగాణకు ఆహ్వానం



రాష్ట్రం కలిగిన అవకాశాలను ప్రపంచానికి తెలియజేయనున్నారు. ఇప్పటికే అనేక మంది సీఈవోలు, పెట్టుబడిదారులు తమ రాకను ధృవీకరించినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. డిసెంబర్ 9న రాష్ట్ర భవిష్యత్తు అభివృద్ధికి దారితీసే “తెలంగాణ రైజింగ్-2047” పథక పత్రాన్ని సీఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరించనున్నారు. ఆర్థిక వృద్ధి, సంక్షేమం, టెక్నాలజీ పురోగతి, రంగాల వారీ రోడ్‌మ్యాప్ ఇందులో ఉండనుంది. ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సీ డిసెంబర్ 13న హైదరాబాద్ చేరుకోనుండటంతో అభిమానుల్లో ఇప్పటికే భారీ ఉత్సాహం నెలకొంది. ఆయన సత్కార కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక ఫుట్‌బాల్ మ్యాచ్ నిర్వహించనున్నారు. హైదరాబాద్‌తో పాటు కోల్‌కతా, ముంబై, ఢిల్లీ నగరాలను కూడా ఆయన సందర్శించనున్నారు. తన భారత పర్యటనను మెస్సీ సోషల్ మీడియాలో ధృవీకరించగా, సీఎం రేవంత్ “తెలంగాణ తరఫున మీకు ఆతిథ్యం ఇవ్వడం గౌరవంగా భావిస్తున్నాం” అని స్పందించారు.

## కేసీఆర్ దీక్ష నాటకం మాత్రమే: మహేశ్‌కుమార్‌గౌడ్

హైదరాబాద్, నవంబర్ 28: బీఆర్ఎస్ ఉనికి వేగంగా క్షీణిస్తున్న నేపథ్యంలో ‘దీక్షా దివస్’ పేరుతో ఆ పార్టీ కొత్త రాజకీయ నాటకానికి తెరలేపిందని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ ఆరోపించారు. 2009లో కేసీఆర్ చేపట్టిన దీక్ష నిజమైనదేమీ కాదని, అది పూర్తిగా రాజకీయ ప్రదర్శనేనని ఆయన వ్యాఖ్యానించారు. గాంధీభవన్‌లో జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడిన మహేశ్‌గౌడ్, తెలంగాణ సాధన కేసీఆర్ దీక్ష ఫలితం కాకుండా సోనియాగాంధీ సంకల్పంతో వచ్చిందని స్పష్టం చేశారు. రాష్ట్రం కోసం దీక్ష చేస్తున్నట్లు ప్రకటించిన కేసీఆర్, వాస్తవానికి నిమ్స్ ఆసుపత్రిలో ఫ్లూయిడ్స్ తీసుకున్నారని, ఇందుకు సంబంధించిన ఆధారాలు తమ వద్ద ఉన్నాయని తెలిపారు. “నిజమైన దీక్ష అంటే ఇరోమ్ షర్మిల నిర్వహించినది” అని ఉదాహరించారు. రాష్ట్ర ప్రజలు ఇప్పుడు కేసీఆర్‌ను ఎగతాళి చేసే స్థితిలో ఉన్నారని, బీఆర్ఎస్ శకం పూర్తిగా ముగియిందని మహేశ్‌కుమార్ గౌడ్ అభిప్రాయపడ్డారు. ఉస్మానియా వర్సిటీ విద్యార్థులే తెలంగాణ ఉద్యమానికి హృదయం అని గుర్తు చేసి, అమరులకు తొలుత నివాళులర్పించే నిజాయితీ బీఆర్ఎస్ నేతల్లో లేదని విమర్శించారు. లోక్‌సభ, కంటోన్‌మెంట్, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటమి ఎదుర్కొన్నట్లు, రాబోయే స్థానిక ఎన్నికల్లో కూడా ఆ పార్టీ పూర్తిగా కనిపించకుండా పోతుందని ఆయన అంచనా వేశారు. బీసీలకు 42% రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ కట్టుబడి ఉన్నట్లు చెప్పారు. ఈ అంశంపై బీజేపీ, బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులను బీసీ వర్గాలు ప్రశ్నించాలన్నారు. కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిపై డీసీసీ అధ్యక్షుడు కైలాష్ చేసిన వ్యాఖ్యల వీడియో మూడు సంవత్సరాల కిందటిదే అని, దానిపై అప్పుడే ఆయన బహిరంగ క్షమాపణలు చెప్పారని మహేశ్‌గౌడ్ తెలిపారు. గాంధీభవన్‌లో జరిగిన కార్యక్రమంలో టీపీసీసీ డాక్టర్స్ సెల్‌లో పదవులను ఆయన పంపిణీ చేశారు. కారీంనగర్ డీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఈ సందర్భంగా మాట్లాడుతూ, కేసీఆర్ నియంతృత్వ శైలిలో పెరిగిన కేటీఆర్ ‘అభినవ గోబెల్స్’గా తయారయ్యారని విమర్శించారు. పారదర్శకంగా జరుగుతున్న పారిశ్రామిక భూబదలాయింపులపై కేటీఆర్, హరీశ్‌రావు నిరాధార ఆరోపణలు చేసి ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారని ఆయన ఆరోపించారు.

## పంచాయతీ ఎన్నికల్లో జోక్యం సరైంది కాదు: తెలంగాణ హైకోర్టు

రిజర్వేషన్లు 50 శాతం దాటకూడదని కోర్టు పునరుద్ఘాటించింది. ఈ నెల 22న జారీ చేసిన జీవో 46ను తెలంగాణ గంగపుత్ర సంఘం, మడివాల మాచదేవ రజకుల సంఘం తదితరులు సవాలు చేశారు. పిటిషనర్ల తరఫు న్యాయవాది వాదిస్తూ, పంచాయతీ రాజ్ చట్టం సెక్షన్ 9(4) ప్రకారం బీసీ%-%ఏ, బీ, సీ, డీ వర్గీకరణ ప్రకారం రిజర్వేషన్లు ఇవ్వాలన్న నిబంధనను ప్రభుత్వం పాటించలేదని పేర్కొన్నారు. బీసీలపై అధ్యయనం చేసిన డెడికేటెడ్ కమిషన్ నివేదికను కోర్టుకు సమర్పించాలని కోరారు. ప్రభుత్వ తరఫున అడ్వొకేట్ జనరల్ ఏ. సుదర్శన్ రెడ్డి వాదిస్తూ, పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ ఇప్పటికే వెలువడిందని, నామినేషన్ల స్వీకరణ జరుగుతోందని, ఇలాంటి సమయంలో కోర్టు జోక్యం చేసుకోవడం ఎన్నికల ప్రక్రియను ఆపే ప్రమాదం ఉందని చెప్పారు. దీనిపై ధర్మాసనం కూడా అనుకూలంగా స్పందిస్తూ, ఎన్నికలు ప్రారంభమైన తర్వాత కోర్టు జోక్యం అప్రసక్తమని వ్యాఖ్యానించింది. ప్రత్యేక కమిషన్ నివేదికను పూర్తిస్థాయి వివరాలు%-%కవరింగ్ లేఖ, కమిషన్ చైర్మన్ సంతకం లేకుండా సమర్పించడం సరికాదని న్యాయమూర్తి జస్టిస్ టి. మాధవీ దేవి మరో కేసు విచారణలో వ్యాఖ్యానించారు. రిజర్వేషన్ల ప్రక్రియలో లోపాలు ఉన్నాయని, ఆ కారణంగా ఎన్నికలను నిలిపివేయాలని పిటిషనర్లు వాదించారు. అయితే ఎన్నికల నోటిఫికేషన్ తర్వాత కోర్టు జోక్యం ఉండకూడదని ఏజీ పునరుద్ఘాటించారు. ఈ అంశంపై కూడా ప్రతివాదులు కౌంటర్ దాఖలు చేయాలని కోర్టు ఆదేశించి విచారణను 4 వారాలకు వాయిదా వేసింది.

## కాళోజీ వర్సిటీ వీసీ నందకుమార్‌రెడ్డి రాజీనామా

పరీక్షల మూల్యాంకనంలో జరిగిన అవకతవకలపై వచ్చిన ఆరోపణలు, విజిలెన్స్ ప్రాథమిక విచారణలో అవే నిజమని తేలడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. వర్సిటీలో ఇష్టారీతిన ఇన్‌చార్జీల నియామకాలు, ప్రైవేట్ మెడికల్ కళాశాలలతో కుమ్మక్కు ఆరోపణలు, పాలనలో గందరగోళంఇవి వరుసగా చోటుచేసుకోవడంతో విశ్వవిద్యాలయ ప్రతిష్ఠ దెబ్బతిన్నదనే అభిప్రాయం వ్యక్తమైంది. దీనిపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్రమైన అసంతృప్తి వ్యక్తం చేశారు. వర్సిటీ పరిస్థితులపై ఆరోగ్య శాఖ అధికారుల నుంచి వివరాలు తీసుకున్న సీఎం, తప్పుదారి పట్టించే చర్యలు ఎవరివైనా ఉపేక్షించబోమని హెచ్చరించారు. తరువాత వీసీ నందకుమార్ రెడ్డి ఆరోగ్య శాఖ కార్యదర్శి క్రిస్టినా జడ్ చోంగ్తూ, సీఎస్ రామకృష్ణారావును కలిసి వివరణ అందించినప్పటికీ, ఒక ప్రైవేట్ కళాశాలకు చెందిన విద్యార్థినికి అదనపు మార్కులు ఇచ్చి పాస్ చేయాల్సిన అవసరం ఏమిటన్న ప్రశ్నకు ఆయన సమాధానం సరిపోలేదని సమాచారం. సీఎం కార్యాలయం సమీక్షించిన నివేదికలో కూడా వీసీ పాత్ర స్పష్టమవడంతో, రాజీనామా చేయమని సూచించినట్లు తెలుస్తోంది. శుక్రవారం రాత్రి నందకుమార్ రెడ్డి ‘సాక్షి’తో మాట్లాడుతూ“విద్యార్థినికి జరిగిన అన్యాయాన్ని మాత్రమే సరిచేశాను. ఆమె ఏ కళాశాల విద్యార్థినో పరిశీలించాల్సిన అవసరం అనిపించలేదు. అయితే అంశం రాజకీయ రంగు పులుముకోవడం బాధించింది. వర్సిటీ, ప్రభుత్వ ప్రతిష్ఠకు భంగం కలగకూడదన్న ఉద్దేశంతోనే రాజీనామా చేశాను” అని వ్యాఖ్యానించారు. పూర్తి స్థాయి విచారణ జరిగితే నిజాలు వెలుగులోకి వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

## మోదీ చేతుల మీదుగా 77 అడుగుల శ్రీరామ విగ్రహ ఆవిష్కరణ

జరిగింది. జీవోత్తం మఠం దేశంలోని తొలి సారస్వత బ్రాహ్మిణ్ వైష్ణవ మఠమని, దాని ప్రధాన కేంద్రం పార్టగాలిలో ఉందని ప్రధాని కార్యాలయం విడుదల చేసిన ప్రకటన పేర్కొంది. కార్యక్రమంలో పాల్గొన్న మోదీ, సాధువులు-సంతులతో తనకున్న ఆధ్యాత్మిక అనుబంధాన్ని స్మరించుకున్నారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలతో ప్రజలు మరింత దగ్గరవ్వడానికి ఇటువంటి వేడుకలు సహకరిస్తాయని అభిప్రాయపడ్డారు. కార్యక్రమం కోసం భారీగా ఏర్పాట్లు చేయగా, దేశవ్యాప్తంగా వచ్చిన యాత్రికులు, భక్తులు, విశిష్ట అతిథులతో కలిసి దాదాపు 15,000 మంది పాల్గొన్నారు. వార్షికోత్సవంలో భాగంగా శంకర్ మహదేవన్, అనూప్ జలోటా వంటి ప్రముఖుల సంగీత%-%సాంస్కృతిక ప్రదర్శనలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఆర్గనైజింగ్ కమిటీ జాయింట్ కన్వీనర్ ఎస్. ముకుంద్ కామత్ మాట్లాడుతూఈ కార్యక్రమం మత చరిత్రలో ఒక ముఖ్య ఘట్టమని, విగ్రహావిష్కరణతో ఆధ్యాత్మిక ప్రాంగణం కొత్త భవ్యతను సంతరించుకుందని పేర్కొన్నారు.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావు పూలే రాపర్తి సురేష్ గౌడ్

## స్ఫూర్తి డిగ్రీ మహిళా కళాశాలలో జ్యోతిరావు పూలేకు ఘన నివాళులు



రామంతపూర్ వార్త మిర్రర్ ప్రతినిధి : సమాజంలో సమానత్వం, విద్య, మహిళ సాధికారత, అణగారిన వర్గాల కోసం నిరంతరం పోరాడిన మహానుభావుడు మహాత్మా జ్యోతిరావు పూలే గారి వర్ధంతి సందర్భంగా వారి సేవలు స్మరిస్తూ స్ఫూర్తి మహిళ డిగ్రీ కళాశాలలో కళాశాల చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్ మహనీయునికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమానత్వం, సామాజిక న్యాయం కోసం పోరాడిన సంస్కర్త. మహిళలు అణగారిన వర్గాల విద్య కోసం పాటుపడిన ఆదర్శమూర్తి బహుజన చైతన్యానికి ప్రతీక, ఆత్మగౌరవ ఉద్యమాలకు ప్రేరణ మహాత్మా జ్యోతిరావు పూలే అని అన్నారు ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు



## ఎలక్షన్ వద్దు ఏకగ్రీవమే ముద్దు : మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్

కల్వకుర్తి కడ్తాల్ నవంబర్ 28 వార్త మిర్రర్ ప్రతినిధి:-ఎలక్షన్ వద్దు ఏకగ్రీవమే ముద్దు అని మాజీ జెడ్పిటిసి లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జర్పుల దశరథ్ నాయక్ అన్నారు. ఎలక్షన్ లలో పోటాపోటికి పోవడం వల్ల బడుగు బలహీన వర్గాలు ఆర్థికంగా వెనుకబడడమే తప్ప ప్రయోజనం ఏమీ లేదని ఓటర్లకు సూచించారు. తమ గ్రామ పంచాయతీలో అందుబాటులో ఉండేటటువంటి వ్యక్తిని అన్ని రకాలుగా తమకు సహకరించే వ్యక్తిని ఎన్నుకొని ఏకగ్రీవం చేసుకోవాలని సూచించారు. స్థానిక ఎన్నికల్లో వ్యక్తి తప్ప పార్టీలకు ప్రాధాన్యత ఇవ్వకూడదని తెలిపారు. గత ఎన్నికల్లో కడ్తాల్ మండలంలో ఐదు గ్రామ పంచాయతీలో సర్పంచ్ మరియు వార్డ్ మెంబర్లను ఏకగ్రీవం చేశామని ఈ ఎన్నికల్లో దాదాపుగా అదే మాదిరిగా గ్రామ పంచాయతీలో సర్పంచ్లను వార్డు మెంబర్లను ఏకగ్రీవం చేసుకొని అన్నదమ్ముల్లాగా ఒకే కుటుంబ సభ్యులు లాగా కలిసిమెలిసి ఉండాలని కోరారు.





## ఎన్నికల రంగంలో సర్పంచ్ అభ్యర్థుల శోభ

కల్వకుర్తి, నవంబర్ 28 వార్త ప్రతినిధి:- కల్వకుర్తి మండలం లోని సర్పంచ్ అభ్యర్థుల హడావిడి జోరందుకుంది. వెంకటాపూర్ గ్రామ పంచాయతీలో పలు గ్రామ సర్పంచ్ అభ్యర్థులు ఎలికట్ట గ్రామానికి చెందిన చింతకాయల జంగమ్మ, వెంకటాపూర్ వాసి చందమల్ల చెన్నమ్మ శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ సమయంలో గ్రామంలోని పార్టీ కార్యకర్తలు,యువకులు, పెద్ద సంఖ్యలో ఆయనకు ఘన స్వాగతం పలికారు. నామినేషన్‌కు ముందుగా గ్రామంలోని దేవాలయాలను దర్శించి, స్థానిక పెద్దల ఆశీర్వాదాలు స్వీకరించారు. సర్పంచ్ అభ్యర్థులు మాట్లాడుతూ...గ్రామల అభివృద్ధి నా ప్రధాన లక్ష్యం. గ్రామంలో పారిశుధ్యం, రోడ్లు, తాగునీరు, విద్య, మహిళా సంక్షేమం,సమగ్ర అభివృద్ధి చేస్తానని ప్రతి ఇంటికి, ప్రతి వ్యక్తికి సమానంగా సేవ అందించడం నా హామీ. గ్రామ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టే విధంగా నిజాయితీ, సమర్ధతతో పని చేస్తాను," అన్నారు. ఈ కార్యక్రమంలో బండేలా రామచంద్రారెడ్డి, నరేష్ గౌడ్, రవీందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## కాలబైరవాష్టమి సందర్భంగా శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో ప్రత్యేక కుంకుమ పూజలు.

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 28శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో, చింత కుంట చెరువు దగ్గర, జగిత్యాల లో అంగరంగా వైభవంగా కుంకుమ పూజలు నిర్వహించడం జరిగింది. జగిత్యాల పట్టణ చింతకుంట లోని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయం లో శ్రీ ధనలక్ష్మి సేవా సమితి అధ్వర్యంలో తేదీ: 28.11.2025, మార్గశిర మాసం, శుక్ల పక్షం, శుక్రవారం కాలభైరవాష్టమి పర్వదినం పురస్కరించుకొని, మాతలు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక కుంకుమార్చన, లలితా సహస్ర నామాల స్తోత్ర పారాయణం చేసారు. పారాయణం అనంతరం మాతలు అమ్మ వారికి ఒడి బియ్యం సమర్పించారు. కుంకుమ పూజ అనంతరం లక్కీ డిప్ ద్వార ఒక్కరిని ఎంపిక చేసి వారికి అమ్మ వారి శేష వస్త్రం ఆలయ పూజారి ఆశీర్వచనములతో సత్కరించి బహుకరించడం జరిగినది. ఈ కార్యక్రమము నందు దేవాలయ ట్రస్ట్ ఫౌండర్, చైర్మన్ డాక్టర్ వడ్లగట్ట రాజన్న, వోడ్నాల శ్రీనివాస్, మహిళా సమితి సభ్యులు వొడ్నాల లత, వడ్లగట్ట స్వాతి, వనజ, శ్రీ నిజ, తార, రజిత, వాణి, ప్రసన్న, వర్ష, లావణ్య, సరోజ, ఉషారాణి, జమున, దివ్య, కృష్ణ వేణి, స్వాతి, అర్చకులు నరేష్ పాల్గొన్నారు.

# దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పూలే వేడుకలు

దేవరకొండ నవంబర్ 28 వార్తా మిర్రర్:

దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ భవనంలో జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా అధ్యక్షుడు ఎన్విటి సభ్యులతో కలిసి పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించినారు. అనంతరం వారు మాట్లాడుతూ మహాత్మా జ్యోతి రావ్ పూలే ఒక సామాజిక సంస్కర్త, విద్యావేత్త మరియు కుల వ్యతిరేక కార్యకర్త. ఈయన మహిళా విద్య కోసం, సామాజిక సమానత్వం కోసం కృషి చేశారు అని మరియు సత్యశోధక్ సమాజ్ను స్థాపించారు. జ్యోతిరావు పూలే మహారాష్ట్రకు చెందిన సామాజిక కార్యకర్త, వ్యాపారవేత్త మరియు రచయిత. సమాజంలో కుల వివక్షను, లింగఅసమానతలను రూపుమాపాలని ఆయన ఆకాంక్షించారు. సమాజంలో సమానత్వం, ప్రేమ, గౌరవం ఉండాలని నమ్మి, ఆయన సత్యశోధక్ సమాజ్ అనే సంస్థను స్థాపించారు. మహిళల విద్యను ప్రోత్సహించడం, పేదలు మరియు అంటరానివారి జీవితాలను మెరుగుపరచడం వంటి అంశాలపై కృషి చేశారు అని సందర్భంగా వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తాళ్ల శ్రీధర్ గౌడ్, కోశాధికారి కృష్ణ కిషోర్, తాళ్ల సురేష్, భాస్కర్ రెడ్డి, శ్రీనయ్య, వలమల్ల ఆంజనేయులు, వంగూరు వెంకటేశ్వర్లు, ఆదర్శ్,



చరణ్, రమేష్, ఆనంద్, శివకుమార్, షేక్ శంశోదీన్, భరత్, రాంబాబు, బారిములు, రాజకుమార్, చక్రపాణి, క్రీడాకారులు కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

# మియాపూర్ ప్రభుత్వ పాఠశాలను పూర్తిగా నిర్మాణం చేయండి..

**యం.సి.పి.ఐ. యు మియాపూర్ డివిజన్ కమిటీ**

**కార్యదర్శి, సహాయ కార్యదర్శులు ఇస్లావత్ దశరథ్ నాయక్, పల్లె మురళి..**

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ :మియాపూర్ జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలకి 2023 సం"లో నూతనంగా 1 కోటి 51 లక్షల రూపాయలతో శిలాఫలకం వేసి దాదాపు మూడు సంవత్సరాల అవుతున్నఇంకా పాఠశాల భవన నిర్మాణం అసంపూర్ణంగా కట్టి వదిలేయడం వల్ల దాదాపు 900 మంది విద్యార్థులు ఉన్న పాఠశాలలో గదులు సరిగ్గా లేకపోవడం వలన ఒక్కొక్క తరగతులలో 70 మంది విద్యార్థులను కూర్చోబెట్టి విద్యార్థులకు చదివించడం జరుగుతుంది. తద్వారా విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు కావున వెనువెంటనే స్థానిక ఎమ్మెల్యే అరేకపూడి గాంధీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ నిన్న సర్వసభ్య సమావేశంలో ప్రతి కార్పొరేషన్ కి 3 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేస్తామని గ్రేటర్ హైదరాబాద్ మేయర్ చెప్పడం జరిగింది. అందులో కార్పొరేటర్ ప్రియారిటీగా ప్రజా సంక్షేమం అవసరం కొరకు వినియోగించుకోవచ్చు అందులో నుంచి 30 లక్షల రూపాయలు అసంపూర్ణంగా నిర్మాణమై ఉన్న పాఠశాల భవనం పని పూర్తి చేయుటకు కేటాయించాలని యం సి పి ఐ (యు)మియాపూర్ డివిజన్ నాయకత్వం డిమాండ్ చేయడం జరిగింది. అదేవిధంగా పాఠశాలలో గత పది సంవత్సరాలుగా ఉన్న మీ సేవ సెంటర్ ని తొలగించాలి.మంజూరైన



ఒక కోటి 51 లక్షల రూపాయలు ఎక్కడ వినియోగించారు పాఠశాల భవనానికి వినియోగిస్తే భవనం అసంపూర్ణంగా ఎందుకుంది అనేది ప్రజలకు సమాధానం డిమాండ్ చేశారు. మియాపూర్ ప్రభుత్వ పాఠశాలను పూర్తిగా నిర్మాణం చేసి ఎక్కడ చదువుతున్న బడుగు బలహీన వర్గాల పేద విద్యార్థులకు, అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యం సి పి ఐ (యు) మియాపూర్ కార్యదర్శి వర్గ సభ్యులుకార్య దర్శి వర్గ సభ్యులు యం డి సుల్తానా బేగం, జి శివాని, ఎండి రజియా బేగం పాల్గొన్నారు.

# నాలా ఆక్రమణపై ఫిర్యాదులు చేసిన పట్టించుకోని అధికారులు..

**శ్రీ చైతన్య కళాశాల బరితెగింపు వెనుక 'మతలబు' ఏమిటి? నాళాల ఆక్రమణ తో జలమయం అవుతున్న కాలనీ ప్రజల గోడు పట్టదా..**

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ :శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని

మదినగూడ ప్రాంతంలో ఐదు ప్రధాన చెరువులను కలిపే అత్యంత కీలకమైన గొలుసుకట్టు నాలా ఆక్రమణ పెను సంచలనం సృష్టిస్తోంది. స్థానిక శ్రీ చైతన్య కళాశాల యాజమాన్యం ఎలాంటి అనుమతులు లేకుండానే, పట్టపగలు ఈ జీవనాలా రూపురేఖలు మార్చివేసి, దారి మళ్లించి, శాశ్వత బాక్స్ డ్రైన్‌ను నిర్మించినా, అడ్డుకోవాల్సిన ప్రభుత్వ మూడు శాఖల అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారూ అంతే కాకుండా నాలా కబ్జాపై స్థానికుల ఫిర్యాదు మేరకు ఇరిగేషన్ శాఖ అధికారులు నవంబర్ 14, 2025న తనిఖీ నిర్వహించి, శ్రీ చైతన్య యాజమాన్యం నాలాను ఆక్రమించి, మట్టి వ్యర్థాలతో పూడ్చివేసినట్లు ధృవీకరించారు. దీనిపై ఇరిగేషన్ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నవంబర్ 15న తక్షణ చర్యల కోసం జీహెచ్ఎంసీ సర్కిల్ 21 డిప్యూటీ కమిషనర్ మరియు శేరిలింగంపల్లి మండల తహసీల్దార్‌కు అధికారిక లేఖలు అందజేశారు.లేఖలో ఆక్రమణలపై సంబంధిత పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి, యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని మండల తహసిల్దార్ ని కోరడం జరిగిందని నాలాలో వ్యర్థాలు వేయడాన్ని నిలిపివేసి, అక్రమ నిర్మాణాలను తొలగించడానికి సర్కిల్ 21 డిప్యూటీ కమిషనర్ కు లేఖ రాసిన ఇరిగేషన్ అధికారులు ఈ ఆదేశాలన్నీ లోకాయుక్త ఇచ్చిన ఆదేశాల మేరకు తప్పనిసరని ఇరిగేషన్ అధికారులు స్పష్టం చేశారు.కబ్జా పై అధికారుల పాత్ర కొట్టొచ్చినట్లు ఉంది అని తేట తెల్లం అవుతుంది. కొన్ని సంవత్సరాలుగా క్రీడా మైదానం కోసం పనులు మొదలుపెట్టిన యాజమాన్యం, నాలాను లోలోపల కబ్జా చేసి, దాని దారి మార్చి, బాక్స్ డ్రైనేజీ నిర్మాణం పూర్తి చేసిన విషయం స్థానిక అధికారులకు తెలియకుండా ఉందా అని స్థానికులు సూటిగా ప్రశ్నిస్తున్నారు.ఐదు చెరువుల అనుసంధాన మార్గాన్ని దారి మళ్లించి, పూడ్చివేసి, బాక్స్ డ్రైన్ నిర్మించాలంటే... స్థానిక అధికారుల సహకారం మరియు పాత్ర లేకుండా సాధ్యపడే పని కాదు, అని స్థానికులు ఆరోపిస్తున్నారు ఇంతటి భారీ అక్రమ నిర్మాణం పట్టపగలు జరుగుతున్నా, జీహెచ్ఎంసీ,






ఇరిగేషన్, రెవెన్యూ శాఖల అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం వెనుక అధికారుల అండదండలు కొట్టొచ్చినట్లు కనిపిస్తున్నాయని వారు స్పష్టం చేస్తున్నారు.చర్యల జాప్యంపై అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు ఇరిగేషన్ అధికారులు లేఖ అందించి రోజులు గడుస్తున్నా, జీహెచ్ఎంసీ, రెవెన్యూ అధికారులు చర్యలు చేపట్టడంలో ఆలస్యం వహిస్తుండటంపై స్థానికులకు తీవ్ర అనుమానాలు కలుగుతున్నాయి. అధికారులు ఉద్దేశపూర్వకంగానే జాప్యం చేస్తున్నారని, ఈ నాలా ఆక్రమణ వెనుక వారి పాత్ర కూడా ఉందనేందుకే ఈ నిష్క్రియత అని స్థానికులు ఆరోపిస్తున్నారు. అధికారుల అలసత్వం వల్ల నాలాను పూర్తిగా పూడ్చివేసిన కాలేజ్ యాజమాన్యం. ప్రభుత్వం ఒక పక్క చెరువులు, నాళాలను ఆక్రమణల కి గురి కాకుండా హైడ్రా ను ఏర్పాటు చేసి అద్భుతమైన ఫలితాలను చూపిస్తుంటే, అధికారుల పని తీరు ఇలా ఉందని అన్నారు అధికారులు ఇకనైనా జాప్యం విడనాడి, లోకాయుక్త ఆదేశాల మేరకు తక్షణమే నాలా ఆక్రమణపై కఠిన చర్యలు తీసుకోవాలని, నాలాను పూర్వస్థితికి తీసుకురావాలని స్థానిక కాలనీ వాసులు డిమాండ్ చేస్తున్నారు. ప్రకృతి వినాశనానికి కారకులైన కబ్జాదారులపై, వారికి వంత పాడిన అధికారులపై కేసులు నమోదు చేయాలని వారు కోరుతున్నారు.

# ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందజేయాలి

**పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్,స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి**

**విద్యార్థుల చదువులతో ప్రభుత్వం చెలగాటం**

**ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వలమల్ల ఆంజనేయులు**

దేవరకొండ నవంబర్ 28 వార్త మిర్రర్ :తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం 23 నెలల పాలనలో హానికర మద్యానికి ఆ శాఖకు మంత్రిని కేటాయించి భవిష్యత్తు విద్యార్థుల చదువులకు ప్రత్యేక మంత్రిని కేటాయించకపోవడం సిగ్గు చేటని,విద్యారంగ సమస్యలు పరిష్కారం కావడం లేదని, ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలనీ డిమాండ్ చేశారు. దేవరకొండ లో శుక్రవారం నాడు వివిధ కళాశాలలో, పాఠశాలలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించి, అనంతరం కళాశాల,పాఠశాలలో నూతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందిఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వలమల్ల ఆంజనేయులు మాట్లాడుతూ...విద్యారంగ సమస్యలు పరిష్కారం చేయడంలో హామీలు అమలు చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని, పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిల విడుదల లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న పట్టించుకోకుండా వారి చదువులతో ప్రభుత్వం చెలగాటం ఆడుతున్నదని,రాష్ట్రంలో పెండింగ్ ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు ఎనిమిది వేల కోట్లు బకాయిలు పెండింగ్ లో ఉన్నాయని,రాష్ట్రంలో విద్యా రంగానికి ప్రత్యేక మంత్రి లేకపోవడం ద్వారానే సమస్యలు పేర్కొన్నాయని, ప్రభుత్వానికి మద్యం ద్వారా వచ్చే ఆదాయంపై ఉన్న శ్రద్ధ విద్యార్థుల సంక్షేమంపై వారికి ప్రత్యేక మంత్రి నియామకంపై లేదని, ముఖ్యమంత్రి గారు తన



వద్ద విద్యాశాఖ పెట్టుకొని ఎవరిని కలవకుండా సమస్యలు పరిష్కరించడం లేదని, ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలల్లో ఫీజుల దోపిడీ అరికట్టడంలో, విద్యా హక్కు చట్టం అమలు చేయడంలో, ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయకుండ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని, ఎన్నికల హామీల్లో విద్యార్థులకు ఎలక్టిక్ స్కూటీలు, ల్యాప్ టాప్ లు ఇస్తామని చెప్పారని మరి నేటి ఎందుకు ఇవ్వడం లేదని,వెంటనే ప్రభుత్వం విద్యారంగ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని,ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందజేయాలని, ప్రభుత్వం విద్యార్థుల ఫీజు బకాయిలు మొత్తం విడుదల చేయకపోతే ప్రభుత్వం పై మిలిటెంట్ ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ డివిజన్ కార్యదర్శి వట్టేపు శివకుమార్, డివిజన్ ఆర్గనైజింగ్ కార్యదర్శి షేక్ శంశోద్దీన్,ఏఐఎస్ఎఫ్ నాయకులు నూతన కమిటీ ఎన్నికైన సభ్యులు ఎండి షోహెల్, సిద్దు,ఆర్ చరణ్,వై యశ్వంత్, పి రాము, గాయత్రి, మానస,అశ్విత, పూజ,జానప్రియ,అనూష,కీర్తన, విజయలక్ష్మి తదితరులు ఉన్నారు.

# మహాత్మా పూలే ఆశయాలను సాధించుకుందాం:బిసి స్టూడెంట్ జేఏసీ

సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 28...ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీలో బిసి విద్యార్థి జేఏసీ చైర్మన్ కొమ్మనబోయిన సైదులు యాదవ్ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే వర్ధంతి సభ నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథులుగా ఆర్ట్స్ కాలేజ్ ప్రిన్సిపాల్ ప్రొ.కాసిం,వైస్ ప్రిన్సిపాల్ కొండ నాగేశ్వరరావు,ప్రొ.రామ్ షెఫర్డ్, ప్రొ.చెలమల వెంకటేష్వర్లు, ప్రొ.గుమ్మడి అనురాధ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే ఆశాయాలను ఈ తరం విద్యార్థులకు పరిచయం చేయాల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు.వివాహ అనంతరం సావిత్రిబాయ్ పూలేకు విద్య అందిచి భారత దేశంలో మొట్టమొదటి మహిళా టీచర్‌గా పరిచయం చేసారన్నారు.ఇప్పుడు జరుగుతున్న బిసి ఉద్యమానికి పూలే ఆలోచనలు జోడించి వారు రాజ్యాధికారం దిశగా నడవలన్నారు.పూలే గారు రచించిన గులాంగిరి పుస్తకాన్ని అందరూ చదవాలని...వారి భావాజలాన్ని విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు.అగ్రవర్ణాల ఆధిపత్యం కొనసాగుతున్న సమయంలో శూద్రులకు విద్యా,వివేకం అందించడం కోసం తన జీవితాన్ని అంకితం చేశారని,వారిని స్మరించికోవడం మన బాధ్యత అన్నారు.కార్యక్రమంలో నిర్వాహకులు చెరాల వంశి,నూకల మధు యాదవ్,శ్రీధర్



యాదవ్,అథిదులు ప్రొ.వెంకటేశ్వర్లు,ప్రొ.తిరుపతి విద్యార్థి నాయకులు ఆర్ ఎన్ శంకర్,కొమ్ము శేఖర్,వలిగొండ నర్సింహ,పల్లపు చందు,మంజుల శివ,అవ్వారు వేణు,తాళ్ళ అజయ్,నామ సైదులు,మహేష్ గౌడ్,ఉదయ్,నిరంజన్,బీమ్ డ్రమ్స్ వెంకట్,స్వామి,లింగం యాదవ్, అజయ్, స్కాలర్ శ్రీను,అభి,సురేష్ , మహేష్,గణేష్, సురేష్, శివ, నగేష్ పాల్గొన్నారు.



## స్థానిక సంస్థలలో బీసీలకు అన్ని రాజకీయ పార్టీలు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలి: డాక్టర్ పిడమర్తి రవి

సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 28....తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు అన్ని రాజకీయ పార్టీలు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి అన్నారు. శుక్రవారం మహాత్మ జ్యోతిబాపూలే 135వ వర్ధంతి కార్యక్రమం బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిబాపూలే చిత్రపటానికి పుష్పాభిషేకం చేసిన అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పిడమర్తి రవి మాట్లాడుతూ రాష్ట్ర జనాభాలో 50 శాతం ఉన్న బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు 50 శాతం స్థానాలకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఎస్సీలకు 20 శాతం ఎస్టీలకు 12 శాతం ముస్లింలకు 12 శాతం రిజర్వేషన్లు కల్పించాలని అన్నారు. ఈ దేశంలోని ఎస్సీ ఎస్టీ బీసీలకు విద్యనందించిన మహోన్నతమైన వ్యక్తి, మహనీయులు మహాత్మా జ్యోతిబాపూలే అని ఆయన స్ఫూర్తితో తెలంగాణ లో ప్రజా ప్రభుత్వం నడుస్తుంది కాబట్టి బీసీ జాతులకు 50 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని అన్నారు. మహాత్మ జ్యోతిబాపూలే ఆశయాలను ముందుకు తీసుకువచ్చి ఈ సమాజానికి అందించిన భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ గారి వర్ధంతి సందర్భంగా డిసెంబర్ 6న 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం మీద హెలికాప్టర్ తో పుష్పాభిషేకం కార్యక్రమం ఉంటుందని ఈ కార్యక్రమానికి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజలందరూ వేల సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బహుజన్ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు బోరెల్లి సురేష్, జనరల్ విద్యార్థి జేఏసీ అధ్యక్షులు గడ్డం శ్రీరామ్, టీఎంఎస్ఎఫ్ నాయకులు ఎల్ నాగరాజు, బిఎస్ఎఫ్ ఉస్మానియా యూనివర్సిటీ అధ్యక్షులు కల్వకుర్తి శ్రీశైలం, రాష్ట్ర నాయకులు ఆరె కంటి శ్రీకాంత్, కన్నా దయాకర్, ప్రదీప్ గౌడ్, దామోదర్, ప్రకాష్ , శివ శంకర్ రాజు తదితరులు పాల్గొన్నారు.



## స్థానిక ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులను అధిక మెజార్టీతో గెలిపించాలి..

### బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు గిర్కాటి నిరంజన్ గౌడ్

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి నవంబర్ 28

చౌటుప్పల మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షులు గిర్కాటి నిరంజన్ గౌడ్ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. తనంతరం మాట్లాడుతూ, రేపు జిల్లా కేంద్రాలలో దీక్ష దివస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, రాబోయే గ్రామపంచాయతీ ఎన్నికలలో బి ఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులను అధిక సంఖ్యలో భారీ మెజార్టీతో కష్టపడి గెలిపించాలని పార్టీ నాయకులకు, కార్యకర్తలకు పిలుపునివ్వడం జరిగింది. గతంలో బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం ఉన్నప్పుడు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్నది అని ప్రజలకు మన వాదన గట్టిగా వినిపించాలని పత్రికా ప్రకటన లో తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి పెద్దింటి బుచ్చిరెడ్డి, మున్సిపాలిటీ కన్వీనర్ బొమ్మిరెడ్డి వెంకటరెడ్డి, మాజీ రైతు కన్వీనర్ కొత్త పర్వతాలు యాదవ్, మండల పార్టీ ఉపాధ్యక్షులు చిన్నం బాలరాజు, మాజీ సర్పంచ్ సుర్వి మల్లేష్ గౌడ్, భూపాల్ రెడ్డి, బాతరాజు యాదగిరి, తాళ్ల యాదగిరిగౌడ్, సుర్కంటి శంకర్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, తోర్పునూరి మల్లేష్ గౌడ్,పర్నె శ్రీధర్ రెడ్డి, సమిరెడ్డి జనార్దన్ రెడ్డి, దొడ్డి మల్లేష్, గంగాదేవి రమేష్ బాబు, రమేష్, లింగస్వామి, ఎర్ర అంజయ్య, అమీర్ మున్నా, గంగాదేవి శివ రాకేష్, దోర్నాల నరేష్, ఆరుట్ల లింగస్వామి,బండ్ల శ్రీకాంత్, మల్కాజ్గిరి కృష్ణ, శ్రీకాంత్, సామ శ్రీధర్ రెడ్డి, శిగ మహేష్, శివశంకర్, రాంప్రసాద్, విజయ్ గౌడ్, చిట్టంపల్లి సాయి, దర్శన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## హెచ్‌డీఎఫ్‌సీకి షాక్

ముంబై, నవంబర్ 28 : దేశీయ బ్యాంకింగ్ దిగ్గజాల్లో ఒకటైన హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్‌కు రిజర్వు బ్యాంక్ గట్టి షాకిచ్చింది. బ్యాంకింగ్ మార్గదర్శకాలను హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ పట్టించుకోకపోవడంతో ఆర్బీఐ రూ.91 లక్షల జరిమానా విధించింది. బ్యాంకింగ్ చట్టంలోని కొన్ని నిబంధనలను ఉల్లంఘించినందుకుగాను, అడ్వాన్స్‌లపై వడ్డీరేటు, బ్యాంకుల ద్వారా ఆర్థిక సేవలను అవుట్‌సోర్సింగ్ చేయడంలో నష్టాలను నిర్వహించడం, ప్రవర్తన నియమావళిపై మార్గదర్శకాలు, కేవైసీపై కొన్ని ఆదేశాలు పాటించనందుకుగాను ఈ జరిమానా విధించినట్టు పేర్కొంది.

## అంచనాల్లో 52 శాతానికి ద్రవ్యలోటు

న్యూఢిల్లీ: కేంద్ర ప్రభుత్వ ద్రవ్యలోటు ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి అక్టోబర్ చివరికి రూ.8,25,144 కోట్లుగా నమోదైంది. పూర్తి ఆర్థిక సంవత్సరానికి జీడీపీలో ద్రవ్యలోటు 4.4 శాతం (15.69 లక్షల కోట్లు)గా ఉండొచ్చన్నది కేంద్రం అంచనా. ఇందులో మొదటి ఏడు నెలల కాలంలో 52.6 శాతానికి ద్రవ్యలోటు చేరినట్టు తెలుస్తోంది. క్రితం ఆర్థిక సంవత్సరం ఇదే కాలానికి ద్రవ్యలోటు అంచనాల్లో 46.5 శాతంగా ఉండడం గమనార్హం. ప్రబుత్వ వ్యయాలు%-%ఆదాయం మధ్య అంతరమే ద్రవ్యలోటు. కంట్రోలర్ జనరల్ ఆఫ్ అకౌంట్స్ (సీజీఏ) విడుదల చేసిన డేటా ప్రకారం.. అక్టోబర్ చివరికి ప్రభుత్వానికి రూ.18 లక్షల కోట్ల ఆదాయం వచ్చింది. ఇందులో రూ.12.74 లక్షల కోట్లు పన్ను రూపంలో రాగా, రూ.4.89 లక్షల కోట్లు పన్నేతర ఆదాయం. రుణేతర నిధుల వసూళ్లు రూ.37,095 కోట్లుగా ఉన్నాయి. ఇందులో రాష్ట్రాలకు రూ.8,34,957 కోట్లను కేంద్రం బదిలీ చేసింది. వ్యయాలు రూ.26.25 లక్షల కోట్లుగా ఉన్నాయి. ఇందులో రూ.20 లక్షల కోట్లు రెవెన్యూ వ్యయాలు కాగా, రూ.6.17 లక్షల కోట్లు మూలధన వ్యయాలకు సంబంధించి ఉన్నాయి.

## రోజుకు రెండు అపోలో స్టోర్లు

న్యూఢిల్లీ, నవంబర్ 28 : అపోలో ఫార్మసీ విస్తరణను వేగవంతం చేసింది. వచ్చే ఐదేండ్లకాలంలో పది కోట్ల మంది కస్టమర్లు లక్ష్యంగా రోజుకు రెండు స్టోర్ల చొప్పున ప్రారంభించనున్నట్టు కంపెనీ సీఈవో పీ జయకుమార్ తెలిపారు. శుక్రవారం ఉత్తరప్రదేశ్‌లోని ఆయోధ్య వద్ద స్టోర్‌ను ప్రారంభించడంతో మొత్తం అవుట్‌లెట్ల సంఖ్య 7 వేలు దాటిందన్నారు. ప్రస్తుతం సంస్థ 19 వేల పిన్‌కోడ్లలో ప్రతిరోజు పది లక్షల ఆర్డర్లు

# బ్యాంకర్లతో సైబరాబాద్ పోలీసుల సమీక్ష సమావేశం..





శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని వివిధ బ్యాంక్ అధికారులతో సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి ఈరోజు సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ ఆడిటోరియంలో సమన్వయ సమావేశం నిర్వహించారు.బ్యాంకులు%-%పోలీసుల మధ్య సమాచార మార్పిడి, సైబర్ నేరాల కేసుల్లో త్వరితగతిన ఛేదించడమే ప్రధాన లక్ష్యంగా ఈ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. సైబర్ నేరాల వల్ల అమాయక ప్రజలు మోసపోవడం శోచనీయమన్నారు. నకిలీ ఇన్వెస్ట్‌మెంట్ ఆఫర్లు, ఆన్‌లైన్ స్కాములు, ప్రీలాంచ్ ఆఫర్ల పేరుతో స్కీముల వల్ల ప్రజలు కష్టపడి పొదుపు చేసుకున్న రూపాయి రూపాయి.. డబ్బులను కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. సాంప్రదాయ మోసాల కంటే సైబర్ మోసాలలోనే ప్రజలు ఎక్కువగా డబ్బు నష్టపోతున్నారన్నారు. కావున బాధితులు తమ డబ్బును తిరిగి పొందేందుకు బ్యాంకులు బలమైన వ్యవస్థలను ఏర్పాటు చేసుకోవాలన్నారు.అకౌంట్ ఫ్రీజ్ స్థితి నిర్ధారణ, బ్యాంక్ అకౌంట్ డీఫ్రీజ్ అభ్యర్థనల్లో ఆలస్యం కారణంగా పోలీసుల దర్యాప్తులో అడ్డంకిగా మారుతోందన్నారు. బ్యాంకులు అకౌంట్ స్టేట్‌మెంట్లు, కేవైసీ వివరాలు పంపించడంలో ఆలస్యం జరగకుండా చూడాలని పేర్కొన్నారు. ఏదైనా సైబర్ మోసం జరిగినప్పుడు బ్యాంకులు సకాలంలో స్పందించి పోలీసులకు సహకరించాలన్నారు. ఖాతా ఫ్రీజ్ అయిన తర్వాత ఎలాంటి డెబిట్ లావాదేవీలు జరగకుండా చూడాలని బ్యాంకు అధికారులకు సూచించారు.అనుమానాస్పద లావాదేవీలను వెంటనే ఫ్లాగ్ చేయాలని, మ్యూల్ అకౌంట్లను గుర్తించడంలో బ్యాంకులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కేవైసీ ప్రక్రియలు కఠినంగా ఉండాలని చెప్పారు. ఫ్రిజ్ అయిన అకౌంట్ స్టేట్‌మెంట్లు ఎక్సెల్ ఫార్మాట్‌లో పూర్తి వివరాలతో పంపాలని ఆదేశించారు.ప్రతి బ్యాంకులో ప్రత్యేక సైబర్-క్రైమ్ రెస్పాన్స్ డెస్క్ ఏర్పాటు చేసుకోవాలని సిపి సూచించారు. నోడల్ ఆఫీసర్లు, వారి బ్యాకప్ సిబ్బంది వివరాలు ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేసి ఉంచాలని ప్రజలకు అందుబాటులో ఉంచాలని సూచించారు. ఫ్రీజ్/డీఫ్రీజ్ అభ్యర్థనలు, స్టేట్‌మెంట్లు, కేవైసీ వివరాలు 3 రోజుల లోపు పరిష్కరించాలని ఆదేశించారు.బ్యాంకు సిబ్బంది కి సైబర్ క్రైమ్ పోలీసులతో సమన్వయంగా ఉండేలా బ్యాంకింగ్ శాఖ ఉన్నతాధికారులు శిక్షణ ఇవ్వాలని సూచించారు.బ్యాంకులు - పోలీసుల సమన్వయంగా పనిచేస్తే సైబర్ దర్యాప్తులు వేగవంతమవుతాయని స్పష్టం చేశారు.ప్రజలు సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎప్పటికప్పుడు తమ బ్యాంకు ఖాతాలను సరిచూసుకోవాలన్నారు. ఏమైనా అనుమానాలు ఉంటే సంబంధిత బ్యాంకు అధికారులను, పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.ఈ సమావేశంలో మెడ్చల్ డీసీపీ ఎన్. కోటి రెడ్డి, మాదాపూర్ డీసీపీ రితిరాజ్, రాజేంద్రనగర్ డీసీపీ యోగేష్ గౌతమ్, సైబర్ క్రైమ్స్ డీసీపీ వై.వి.ఎస్. సుధీంద్ర, క్రైమ్స్ డీసీపీ ఎ. ముత్యం రెడ్డి, మాదాపూర్ ఎస్ఓటి డీసీపీ శోభన్ కుమార్, ఏడీసీపీలు, ఏసీపీలు, వివిధ బ్యాంకు అధికారులు, ఇన్ స్పెక్టర్లు సిబ్బంది పాల్గొన్నారు.

# సౌదీ అరేబియాలో ‘సాటా’ వలస జీవులకు ఆశాదీపం

### సుతారి ధర్మయ్య కుటుంబానికి లక్ష రూపాయల చేయూత

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 28

గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ తెలిపారు. రాయికల్ పట్టణానికి చెందిన గల్ఫ్ కార్మికుడు సుతారి ధర్మయ్య నవంబర్ నెలలో సౌదీ అరేబియాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించగా సౌదీ అరేబియా తెలుగు అసోసియేషన్ (సాట) రియాద్ వారి ఆధ్వర్యంలో ఒక లక్ష రూపాయల చెక్కును జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ చేతుల మీదుగా జగిత్యాలలో ధర్మయ్య భార్య విమల వారి కుటుంబ సభ్యులకు జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సౌదీ అరేబియా తెలుగు అసోసియేషన్ తెలుగు గల్ఫ్ కార్మికులకు చేస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు. రోడ్డు ప్రమాదంలో మరణించిన ధర్మయ్య పార్టీవ దేహాన్ని స్వస్థలం తెప్పించడంలో కంపెనీలో వారికి రావాల్సిన ఫైనాన్సియల్ బెనిఫిట్స్ వారికి అందించడంలో,ఇండియన్ ఎంబసీ వారితో మాట్లాడడం సౌదీ అరేబియా తెలుగు అసోసియేషన్ రియాద్ వారి కృషి అభినందనీయమని అన్నారు. మానవ సేవే మాధవ సేవ గా భావించి సేవ చేయాలని అన్నారు. తెలంగాణ గల్ఫ్ కార్మికులు గల్ఫ్ దేశాల్లో చనిపోతే వారికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 5 లక్షల ఎక్స్రేషియా ఇస్తుందని,గల్ఫ్ కార్మికుల పిల్లలకు ప్రభుత్వ పాఠశాలల్లో,గురుకులాల్లో అడ్మిషన్లు ఇస్తుందని, మరియు సంక్షేమ పథకాల అమలు కోసం ఎన్నారై అడ్వైజరీ కమిటీని కూడా ఏర్పాటు చేసిందని గల్ఫ్ కార్మికులకు తెలంగాణ ప్రభుత్వం భరోసా కల్పించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సౌదీ అరేబియా తెలుగు అసోసియేషన్ రియాద్ అధ్యక్షులు మచ్చ



శ్రీనివాస్,మాజీ మున్సిపల్ కౌన్సిలర్ క్యాదసు నవీన్,క్రాంతి, తదితరులు పాల్గొన్నారు. సాటా రియాద్ శాఖ అధ్యక్షులు శ్రీనివాస్ మచ్చను సాటా కోర్ టీం సభ్యులు మల్లేశన్, శర్వాణి విద్యాధరణి, కోకిల ఓత్లూరి, ప్రీతి చౌహాన్, సునీతఅవినాష్, ముదిగొండ శంకర్, మహ్మద్ నూరుద్దీన్, ఖాజా ముజమ్మిల్ ఉద్దీన్, దూడం సంజీవ్, పల్లికొండ సంజీవ్, సింగూ నరేష్ కుమార్, అహ్మద్ అబ్దుల్ కరీం, మహమ్మద్ అబ్దుల్ ఘఫ్ఫార్, మిధున సురేష్, యోగేష్ బాబు, మురళీ క్రిష్ణ బూసి, లోకేష్ తాళ్ల, అబ్దుల్ నయీం ఖయ్యూమ్, అయాజ్, అహ్మద్ మోహియుద్దీన్ రోజ్దార్ సయ్యద్ (అస్లాం), ఫణి కుమార్ అయ్యగారి, పెంటపాటి శ్రీ చరణ్, మహమ్మద్ కమిల్ తదితరులు అభినందనలు తెలియజేశారు.

# కందాల రంగారెడ్డి మృతి తర్వాత పార్టీని నిలబెట్టిన ముఖ్య నాయకుల్లో భూపాల్ రెడ్డి ఒక్కరు..

### నిస్వార్థ ప్రజా సేవకుడు చింతల భూపాల్ రెడ్డి





వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి నవంబర్ 288మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు, బి వెంకట్, జూలకంటి రంగారెడ్డి, ఉజ్జిని యాదగిరి రావు ,అమరజీవి కామ్రేడ్ చింతల భూపాల్ రెడ్డి సంతాప సభ శుక్రవారం రోజున వలిగొండ రోడ్డులో ఎమ్మెస్ రెడ్డి ఫంక్షన్ హాల్ లో సిపిఎం పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.చౌటుప్పల్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గా,నీతి నిజాయితీకి మారుపేరుగా నిలిచి తనదైన స్వచ్ఛమైన పాలనతో చౌటుప్పల్ అభివృద్ధిలోనూ ఎంపీటీసీగా గాను తనదైన ముద్రవేసి ప్రజారాజకంగా పాలన సాగించిన మార్సిస్టు పార్టీ ముద్దుబిడ్డ అని మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు అన్నారు.చింతల భూపాల్ రెడ్డి సంతాప సభ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడం జరిగింది. మానవ జీవితంలో పుట్టుక చావు సహజమే అయినప్పటికీ ప్రజా ఉద్యమ నాయకులు చనిపోతే ప్రజా ఉద్యమాలకు వర్గ పోరాటాలకు నష్టదాయకమన్నారు. చింతల భూపాల్ రెడ్డి చౌటుప్పల పట్టణంలో యువకుల పట్ల ఎనలేని పట్టుదలతో పని చేశారని అన్నారు. ప్రజా నాయకుడిగా ప్రజాప్రతినిధిగా రైతు నాయకుడిగా ఎదిగి చౌటుప్పల ప్రాంత ప్రజలకు సేవలు అందించారన్నారు.వ్యవసాయ కార్మిక సంఘం అఖిలభారత ప్రధాన కార్యదర్శి బి వెంకట్ మాట్లాడుతూ. చౌటుప్పల్ లాంటి బలమైన ఉద్యమ కేంద్రంలో పార్టీ నిలబెట్టడానికి భూపాల్ రెడ్డి కృషి చేశారని, కందాల రంగారెడ్డి మృతి తర్వాత పార్టీని నిలబెట్టిన ముఖ్య నాయకుల్లో భూపాల్ రెడ్డి అన్నారు. సమాజంలో కొనసాగుతున్న దోపిడీ వ్యవస్థకు వ్యతిరేకంగా ధనికా, పేద, తేడాలేని ,సమాజ నిర్మాణం కోసం మతసామరస్యానికి శ్రీ ,పురుష,అసమానతలు లేని సమాజ నిర్మాణం కోసం మార్సిస్టు పార్టీ చేపడుతున్న పోరాటంలో భూపాల్ రెడ్డి పాత్ర గొప్పదని అన్నారు. మరిన్ని వర్గ పోరాటాల ద్వారానే భూపాల్ రెడ్డి ఆశలను నెరవేరుస్తామని అన్నారు. అందుకు కార్యకర్తలు సిపిఎం నిర్వహించే ప్రజా పోరాటాలు పాల్గొని భూపాల్ రెడ్డి ఆశయాలు సాధించాలని పిలుపునిచ్చారు.

మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ.మధ్యతరగతి రైతు కుటుంబంలో జన్మించిన భూపాల్ రెడ్డి ప్రజా ఉద్యమాన్ని ఉన్నతంగా నిలబెట్టడంలో అద్వితీయమైన పాత్ర చిన్నతనం నుండి వామపక్ష ఉద్యమాల వైపు ఆకర్షితులై కందాల రంగారెడ్డి చౌటుప్పల్ పరిసర ప్రాంతంలో నిలిచిన సిపిఎం ఉద్యమాన్ని తర్వాతి కాలంలో తన భుజాల పైకి ఎత్తుకొని రైతు కూలీ కార్మికుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచాడని అన్నారు. యువత పడుతున్న సమస్యలపై యువకులను చైతన్యం చేసి అనేక యువజన పోరాటాలను నిర్వహించారని అన్నారు.చౌటుప్పల్ మండలంలో పార్టీ ప్రజాసంఘాల నిర్మించడంలో ముఖ్య పాత్ర పోషించాడు అని అన్నారు. గ్రామాల్లో దాడులు నిర్బంధాలు జరుగుతున్న సందర్భంలో వారికి ధైర్యాన్ని ఇచ్చి రాజకీయ శత్రువులకు సింహం స్వప్నంగా మారాడని అన్నారు. మునుగోడు మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరి రావు గారు మాట్లాడుతూ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన నాయకుడని బహుజన ప్రజా నాయకుడు చింతల భూపాల్ రెడ్డి గారు అని అన్నారు. ఈ ప్రాంతంలో తాగు, జలాలు సాధించడంలో భూపాల్ రెడ్డి పాత్ర ఎనలేనిదని అన్నారు. చౌటుప్పల్ ప్రాంతంలో నీటి సమస్య ఉన్న అప్పుడు తన సొంత పొట్టకు వచ్చిన పంటను సైతం ప్రక్కన పెట్టి ప్రజల దాహార్తి తీర్చడానికి తన సొంత బోరును సైతం గ్రామ ప్రజలకు అంకితం ఇచ్చిన మహోన్నత వ్యక్తిని అన్నారు. ఈ కార్యక్రమానికి సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్, రాష్ట్ర కమిటీ సభ్యులు బట్టుపల్లి అనురాధ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరు బాలరాజు, కల్లూరి మల్లేశం ,బూర్గు కృష్ణారెడ్డి, మండల కార్యదర్శి గంగాదేవి సైదులు, జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా, రాగిరి కిష్టయ్య, అవ్వారి రామేశ్వరి, చౌటుప్పల్ మున్సిపల్ మాజీ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, సింగిల్విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి ,మాజీ ఎంపీపీ మర్రి రామ్ రెడ్డి ,డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్, బండారు నరసింహ, గోపగోని లక్ష్మణ్ ,దండా అరుణ్ కుమార్ ,ఉస్కాకుల శ్రీను, పల్లె మధు, భూపాల్ రెడ్డి కుమారుడు విప్లవ రెడ్డి, చింతల మధుసూదన్ రెడ్డి, అంజమ్మ, లక్ష్మమ్మ ,లలిత, భాగ్యలక్ష్మి ,యాకూబ్ రెడ్డి, నర్సిరెడ్డి ,రేహాన్స్ ,తదితరులు పాల్గొనడం జరిగింది.

## జియోకు జై.. వొడాకు షాక్

న్యూఢిల్లీ, నవంబర్ 28: దేశీయ టెలికాం దిగ్గజం రిలయన్స్ జియో దూసుకుపోతున్నది. అక్టోబర్ నెలలో జియో నెట్‌వర్క్‌లోకి కొత్తగా 19.97 లక్షల మంది చేరినట్టు టెలికాం నియంత్రణ మండలి ట్రాయ్ తాజాగా వెల్లడించింది. దీంతో కంపెనీ మొబైల్ కస్టమర్లు 48.47 కోట్లకు చేరుకున్నారు. అలాగే భారతీ ఎయిర్‌టెల్ వైర్‌లెస్ యూజర్లు 12.52 లక్షల మంది చేరడంతో మొత్తం సంఖ్య 39.36 కోట్లకు చేరుకున్నారు. అంతక్రితం నెలలో 39.24 లక్షల మంది ఉన్నారు. ప్రభుత్వరంగ టెలికాం సంస్థ బీఎస్ఎన్ఎల్ వినియోగదారులు 9.25 కోట్లకు చేరారు. కానీ, వొడాఫోన్ ఐడియాకు మరోసారి షాక్ తగిలింది. గత నెలలోనూ కంపెనీ నెట్‌వర్క్ నుంచి 20.83 లక్షల మంది వెళ్లిపోయారు. దీంతో కంపెనీ మొబైల్ యూజర్లు 20 కోట్లకు పడిపోయినట్టు ట్రాయ్ తన నెలవారి సమీక్షలో వెల్లడించింది. మొత్తంమీద దేశీయంగా 123 కోట్ల మంది టెలిఫోన్ సబ్‌స్క్రైబర్లు ఉన్నట్టు తెలిపింది.



## శ్రీశైలంలో మాదిగల సత్రం ఏర్పాటు చేయాలి:

### ముదిగొండ ఎల్లేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ దక్షిణ తెలంగాణ అధ్యక్షులు



దేవరకొండ నవంబర్ 28 వార్త మిర్రర్ దక్షిణ భారతదేశంలో అతిపెద్ద పుణ్యక్షేత్రమైన శ్రీశైలంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం హిందూ మాదిగ సత్రం ఏర్పాటు చేయాలని ఎమ్మార్పీఎస్ దక్షిణ తెలంగాణ అధ్యక్షులు ముదిగొండ ఎల్లేష్ మాదిగ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్తిక పౌర్ణమి సందర్భంగా శ్రీశైలం దర్శనానికి వెళ్లిన రోజు రాత్రి అక్కడ ఉన్న సత్రాలలో రూములు అద్దెకు ఇవ్వాలని కోరగా ఇక్కడ మీ (మాదిగ)కులానికి సంబంధించిన సత్రం లేదు రూమ్లు ఇవ్వడం కుదరదని సత్రం నిర్వాహకులు చెప్పడం చాలా బాధాకరమని అన్నారు. భారతదేశంలో ఉన్న జ్యోతిర్లింగాలో ఒకటైన శ్రీశైలం జ్యోతిర్లింగాన్ని దర్శించుకోవడానికి అనేక రాష్ట్రాల నుంచి మాదిగ జాతికి సంబంధించిన భక్తులు దర్శనానికి వచ్చి సత్రం లేక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు, శివరాత్రి నాటికి హిందూ మాదిగ సత్రం ఏర్పాటు చేయాలని ఆంధ్ర ప్రదేశ్ కూటమి ప్రభుత్వాన్ని కోరారు.

## సహస్ర (వేయి) లింగాల దేవాలయంలో దత్త నవరాత్రి ఉత్సవాలు





వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 28

జగిత్యాల మండలం పొలాస లోని సహస్ర లింగాల దేవాలయంలో దత్త నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం వారం రోజున అష్టమి తిథి సందర్భంగా కాలభైరవునికి మరియు దత్త నవరాత్రి ఉత్సవాలు 4వ రోజు పూజా కార్యక్రమాలు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఆలయ చైర్మన్ అండ్ ఫౌండర్ నలమాస గంగాధర్, అర్చకులు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజ సేవ కోసం ఉద్యోగం వదిలి సర్పంచ్ గా బరిలోకి



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 28

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం దావన్ పల్లి గ్రామానికి చెందిన యువ నాయకుడు బాణోత్ తిరుపతి తన గ్రామ ప్రజలకు సేవ చేయాలని ఉద్దేశంతో ఊరి మీద ప్రేమతో గ్రామపంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ గా పోటీ చేస్తున్నారు. అందుకు నిబంధనల ప్రకారం అడ్డు వస్తుందని తన ప్రభుత్వ ఉద్యోగం అయిన అనస్థీషియా టెక్నీషియన్ కు సైతం రాజీనామా చేసి సర్పంచ్ బరిలో పోటీలో ఉన్నారు. గతంలో కూడా గ్రామ అభివృద్ధి కోసం పోటీ చేసి ఓ ఉద్యోగాన్ని వదులుకున్నట్లు ఆయన తెలిపారు. ఊరు మీద ఉన్న అభిమానంతో ఉన్న ఊరు కన్నతల్లి కాబట్టి కన్నతల్లి లాంటి గ్రామానికి సేవ చేయాలని సర్పంచ్ ఎన్నికలలో సర్పంచ్ గా పోటీ చేయుటకు ముందుకు వచ్చినట్లు తిరుపతి తెలిపారు.



## జగిత్యాల జిల్లా వ్యవసాయ అధికారి

## ఆధ్వర్యంలో సీడ్ డ్రాఫ్ట్ బిల్లు 2025 పై సమీక్షా సమావేశం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 28 : జగిత్యాల జిల్లా వ్యవసాయ అధికారి ఆధ్వర్యంలో సీడ్ డ్రాఫ్ట్ బిల్లు 2025 పై అవగాహన మరియు చర్చల కోసం ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశానికి అదనపు కలెక్టర్ శ్రీమతి బి.ఎస్. లత ముఖ్య అతిథిగా హాజరై, బిల్లులోని కీలక అంశాలపై విలువైన సూచనలు అందించారు. సమావేశంలో సహాయ వ్యవసాయ సంచాలకులు (ఏడిఏ), మండల వ్యవసాయ అధికారులు (ఎంఏఓ), ఎఫ్ పి ఓ సభ్యులు, రైతులు, సీడ్ డీలర్లు పాల్గొని సీడ్ బిల్లులో ప్రతిపాదించిన నిబంధనలపై సవివరంగా చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ సీడ్ డ్రాఫ్ట్ బిల్లు – 2025 మొత్తం 10 షెడ్యూల్స్, 48 సెక్షన్లు కలిగి ఉందని, వీటిలో ముఖ్యాంశాలు క్రిందివిగా పేర్కొన్నారు: విత్తనాల విక్రయ ధర (సేల్ ప్రైస్ అఫ్ సీడ్) నియంత్రణ, విత్తన రకాలు, వంగడాలు / వైవిధ్యాల నమోదు, విత్తన విక్రయ నియంత్రణ, విత్తనాల రిజిస్ట్రేషన్ కు సంబంధించిన నిబంధనలు, విత్తన ధృవీకరణ (సీడ్ సర్టిఫికేషన్) వ్యవస్థ, విత్తన విశ్లేషణ అండ్ పరీక్ష (సీడ్ టెస్టింగ్), నేరాలు మరియు శిక్షల విధానం రైతులు, విత్తన తయారీదారులు, సరఫరాదారులు, డీలర్లు పాటించాల్సిన నిబంధనలు స్పష్టంగా వివరించబడినట్లు తెలిపారు. ఈ సందర్భంగా డిఏఓ మాట్లాడుతూ, ఈ డ్రాఫ్ట్ బిల్లులో విత్తనాల వాణ్యత, రైతుల హక్కులు, కంపెనీల బాధ్యతలు, డీలర్ల రిజిస్ట్రేషన్ వంటి కీలక అంశాలపై అందరూ తమ నిలువైన సూచనలు అందించాలని కోరారు. రైతులు, సంస్థలు, తమ సూచనలు, అభిప్రాయాలను జెఎస్ఎస్ఈఈడిఎస్ –ఏజిఆర్ఐఏజిఓవి.ఐఎన్ కు ఈ-మెయిల్ ద్వారా సంపవచ్చు. చివరి తేదీ: 11 డిసెంబర్, 2025. నిర్దేశించిన నమూనాలు వ్యవసాయ మంత్రిత్వ శాఖ వెబ్సైట్లో అందుబాటులో ఉన్నాయి: (https://agriwelfare.gov.in) జిల్లా వ్యవసాయ అధికారి తెలిపారు.

## ప్రలోభాలతో ఎన్నుకునే ఏకగ్రీవాలు రద్దు చేయాలి.!

### నోటాను ఒక అభ్యర్థిగా పరిగణించి బ్యాలెట్ ద్వారా ఎన్నుకోవాలి

### మాజీ సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు సుర్వి యాదయ్య గౌడ్




యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : రాష్ట్రవ్యాప్తంగా మొదటి విడత ఎన్నికలకు నామినేషన్లు దాఖలు అవుతున్న సందర్భంగా వేలం పాటల ద్వారా బలవంతపు,ప్రలోభాల ఏకగ్రీవాలును రద్దు చేయాలి సుర్వి యాదయ్య గౌడ్ డిమాండ్ చేశారు. ఎక్కడైనా ఏకగ్రీవంగా ఎన్నిక జరిగిన ప్రజల ఓటు ఎబో హక్కు నిరాకరించకుండా నన్ ఆఫ్ ది ఆఫ్ ది ఎబో నోటాను ఒక అభ్యర్థిగా పరిగణించి బ్యాలెట్ ద్వారా ఎన్నుకోవాలిఎన్నికలలో ఓటర్లను ప్రలోభ పెట్టడానికి మద్యం డబ్బు పంచుతుంటారు. రాష్ట్రంలోని ఎన్నికల కమిషన్ అధికారులు రాజకీయ పార్టీలు అభ్యర్థులు ఓటర్లను ప్రలోభ పెట్టకుండా ఎన్నికల కమిషన్ పోలీసు యంత్రాంగం కట్టడి చేయాలి అని తెలిపారు

## కాంగ్రెస్ ఆధ్వర్యంలో లాలపేట్లో

## జ్యోతిబాపూలే వర్ధంతి వేడుకలు



సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 28 : లాలాపేట్ మెయిన్ రోడ్డులో జ్యోతి రావు పూలే 135వ వర్ధంతి కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమం లో సురేష్ లాల్ నేతికార్ ఆర్థిఏ సభ్యుడు తెలంగాణ ప్రభుత్వం, నాయకులు ప్రవీణ్ లాల్, ఆటో శ్రీనివాస్, మల్లేష్ యాదవ్, సాయి బాబా, మంత్రి ప్రవీణ్ పాల్గొన్నారు.

## గచ్చిబౌలి డివిజన్ కేశవనగర్ లో శానిటేషన్ స్పెషల్ డ్రైవ్.. పాల్గొన్న డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి..



శేరిలింగంపల్లి వార్త మిర్రర్ :పరిశుభ్రమైన వాతావరణంతో మాత్రమే ప్రశాంతమైన జీవనం సాధ్యమవుతుందని గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి అన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వ్యాధులను అధిగమించేందుకు శుక్ర వారంరోజు గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ జిహెచ్ఎంసి శానిటేషన్ సిబ్బంది,స్థానిక నేతలు,కార్యకర్తలు తో కలిసి కేశవ నగర్ లో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా కేశవ నగర్ స్మశాన వాటికలో డంప్ చేసిన చెత్తను తొలగించడం,రోడ్డుకు ఆనుకుని ఉన్న మట్టి కుప్పలను జేసీబీలతో లెవలింగ్ చేయించడం,చెత్తాచెదారాన్ని శానిటేషన్ వర్కర్లతో శుభ్రం చేయించడం వంటి కార్యక్రమాలు చేపట్టారు. స్థానికులు అభ్యర్థించిన కొన్ని చిన్నపాటి సమస్యలను కూడా పరిష్కరించేలా సంబంధిత అధికారులకు కార్పొరేటర్ ఆదేశాలు జారీ చేశారు. అనంతరం కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ వ్యాధుల వ్యాప్తి ఎక్కువగా అపరిశుభ్రమైన వాతావరణం వల్లే జరుగుతుంది. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత. మన ఇళ్లు, మన వీధులు శుభ్రంగా ఉంటేనే సమాజం ఆరోగ్యంగా ముందుకు సాగుతుంది అని సూచించారు. రోడ్లు,నాలాలు, చెత్త నిల్వ ప్రాంతాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రం చేసేలా శానిటేషన్ విభాగం క్రమం తప్పకుండా చర్యలు తీసుకోవాలని అధికారులు ఆదేశించారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని,చెత్తను వర్గీకరించి ఇవ్వాలని,ఇండ్ల ముందు వీధుల్లో చెత్త పారబోసే అలవాట్లను పూర్తిగా మానుకోవాలని కార్పొరేటర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రతి వారంలో ఒకరోజు 'పరిసరాల శుభ్రత దినం'గా పాటించాలని కూడా ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ ఎం ఓ హెచ్ శ్రీకాంత్ రెడ్డి సీనియర్ నాయకులు తిరుపతి, ఈశ్వర్,నగేష్, హనుమంతు, రాజు, శ్రీను,యాదయ్య, గోవింద్, వెంకటేష్, శ్యామ్, లక్ష్మణ్, నరసింహ, బాబు, కుమార్, విజయ్, యాదయ్య, దేవరాజ్,కరుణాకర్,గణేష్,జిహెచ్ఎంసి శానిటేషన్ సిబ్బంది మల్లేష్,కేశవ నగర్ వాసులు, సీనియర్ నాయకులు,స్థానిక నేతలు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ఆంజనేయ స్వాములకు అన్నదానం చేసిన ఎల్ఐసి మేనేజర్

### సీనియర్ బ్రాంచ్ మేనేజర్ కుటుంబ సభ్యులతో కలిసి అన్నదానం

### ఆంజనేయ స్వాములకు అన్నదానం చేయడం పుణ్యఫలం

### దేవరకొండ ఎల్ఐసి సీనియర్ బ్రాంచ్ మేనేజర్ రాము చౌహాన్



దేవరకొండ నవంబర్ 28 వార్త మిర్రర్: నలభై ఒక్క రోజులు ఎంతో భక్తి శ్రద్ధలతో, నియమ నిష్టలతో శ్రీ ఆంజనేయ స్వామి మాలలు ధరించిన స్వాములకు అన్నదానం చేయడం అదృష్టంగా భావిస్తున్నామని దేవరకొండ ఎల్ఐసి సీనియర్ బ్రాంచ్ మేనేజర్ ఎస్. రాము చౌహాన్ అన్నారు. దేవరకొండ పట్టణం మహబూబ్ నగర్ రోడ్ తుల్చమ్మ కుంట శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో దేవరకొండ ఎల్ఐసి సీనియర్ బ్రాంచ్ మేనేజర్ ఎస్. రాము చౌహాన్ దేవాలయంలో వారి కుటుంబ సభ్యులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.



అనంతరం వారి కుటుంబ సభ్యులతో కలిసి దేవాలయంలోని సుమారు 200 మంది ఆంజనేయ స్వాములకు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా సీనియర్ బ్రాంచ్ మేనేజర్ రాము చౌహన్ మాట్లాడుతూ శ్రీ ఆంజనేయ స్వామిమాలదరించడం జన్మజన్మల పుణ్యమని ఏకాగ్రత మానసిక ప్రశాంతత దైవచింతన పెంచుతుందని చెప్పారు. ఎంతో భక్తి శ్రద్ధలతో, నియమ నిష్టలతో ఆంజనేయ స్వామి మాలలు ధరించిన, ఆంజనేయ స్వాములకు అన్నదానం చేయడం అదృష్టంగా భావిస్తున్నామని, ఆంజనేయ స్వామి దయ ఎల్లప్పుడూ మా కుటుంబ సభ్యులపై, అందరిపై ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు చీదేళ్ళ వెంకటేశ్వర్లు, ఇమ్మడి భద్రయ్య, సముద్రాల ప్రభాకర్,బెజవాడ శేఖర్, లకుమారపు మల్లయ్య, పల్స శంకరయ్య, క్లాస్ 1 ఆఫీసర్ లక్ష్మీ అపర్ణ, శైలజ,లియాఫి ప్రెసిడెంట్ ఎల్లయ్య, ఎల్ఐసి డెవలప్మెంట్ ఆఫీసర్ లిమ్యా నాయక్, శంకర్ నాయక్,క్లాస్ 3 ఆఫీసర్ సెక్రెటరీ బి.సత్యనారాయణ, నరేందర్, ఆంజనేయులు,నోముల రాములు, రామలింగం,వి.భీమా నాయక్,గురు స్వాములు భూష రాజు యాదగిరి (గిరి), కొలుకులపల్లి రామన్ (గెలవయ్య), ఎన్. చారి, పులకరం గణేష్, నేనావత్ గోపాల్ నాయక్ ఆంజనేయ స్వాములు పాల్గొన్నారు.

## లింగంపల్లి రైల్వే బ్రిడ్జి పై చేపట్టబోయే ఫ్లైఓవర్ పనులను పొడిగించి త్వరగా పూర్తి చేయాలి..

### పలు సమస్యల పై జోనల్ కమిషనర్ హేమంత్ ని కలిసి వినతి పత్రం అందించిన

### బీజేపీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే, రవికుమార్ యాదవ్..



శేరిలింగంపల్లి వార్త మిర్రర్ :లింగంపల్లి రైల్వే బ్రిడ్జి పై చేపట్టబోయే ఫ్లైఓవర్ పనులను గుల్మోహర్ పార్క్ టర్నింగ్ వద్ద నుండి లింగంపల్లి గ్రామంలోని పెట్రోల్ బంక్ వరకు పొడిగించి పనులను త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని మరియు అంజయ్య నగర్ స్మశాన వాటికకు హద్దులు ఏర్పాటు చేసి, శుభ్రం చేసి, కనీస వసతులు కల్పించాలని కోరుతూ వెస్ట్ జోన్ శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ హేమంత్ ని కలిసి వినతి పత్రం అందజేసిన బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే ఇంఛార్జి రవికుమార్ యాదవ్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లింగంపల్లి డివిజన్ పరిధిలో రైల్వే బ్రిడ్జి కింద చిన్న వర్షానికి నీళ్ళు అధికంగా చేరి రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఉండేవని, ఈ సమస్య పరిష్కారానికి రైల్వే బ్రిడ్జి పై సాంటా మరియు స్కూల్ వద్ద నుండి లింగంపల్లి గ్రామంలోని పెట్రోల్ బంక్ వరకు 124 కోట్లతో ఫ్లైఓవర్ నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేసారనీ, కానీ పెరుగుతున్న జనాభా మరియు ట్రాఫిక్ రద్దీని దృష్టిలో ఉంచుకుని ప్రజా ప్రయోజనార్థం కొరకు గుల్మోహర్ పార్క్ టర్నింగ్ వద్ద నుండి లింగంపల్లి గ్రామంలోని పెట్రోల్ బంక్ వరకు రోడ్ విస్తరణ, ఫ్లైఓవర్ నిర్మాణ పనులు వీలైనంత త్వరగా చేపట్టి త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలి అలాగే భవిష్యత్తులో మరింతగా పెరగబోయే జనాభా, మరియు నిర్మాణాలను దృష్టిలో ఉంచుకుని మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు, గతంలో 2002 లో హిందూ,ముస్లిం , క్రిస్టియన్లకు కలిపి స్మశాన వాటికకు 5 ఎకరముల భూమిని కేటాయించారని, సరైన సౌకర్యాలు లేకపోవడంతో స్మశాన వాటికకు వెళ్ళడానికి సరైన మార్గం లేక, అలాగే వర్షాకాలంలో నీరు పోయే దారి రాంకీ వారు ఆక్రమించడంతో చేసేది లేక బురద నీటిలోనే ఖననం చేయాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు, గతంలో కాలనీ వాసులు కోర్టును సంప్రదించగా హద్దులు ఏర్పాటు చేసి కాలనీ వారికి అప్పగించాలని తీర్పు ఇచ్చిన అధికారులు నుండి సరైన స్పందన లేదని ఇకనైనా స్పందించి, ఆక్రమణలను తొలగించి , హద్దులు ఏర్పాటు చేసి, అభివృద్ధి పనులకు నిధులు కేటాయించి, ప్రత్యేక చొరవ తీసుకొని విద్యుత్తు దహన ప్రక్రియలకు అవసరమయ్యే ఏర్పాట్లు మరియు కనీస వసతులు కల్పించి తక్షణమే స్మశానవాటికను అభివృద్ధి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరామని, జోనల్ కమిషనర్ హేమంత్ సానుకూలంగా స్పందిస్తూ త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో లింగంపల్లి డివిజన్ కంటేస్టేడ్ కార్పొరేటర్ ఎల్లేష్, మాజీ డివిజన్ అధ్యక్షులు ఆంజనేయులు సాగర్, సీనియర్ నాయకులు రవి నాయక్, మన్యం కొండ సాగర్,ఆత్మారామ్, బీజేవైం అధ్యక్షులు మహేష్, మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.

## డాక్టర్ అక్కినపల్లి మీనయ్య 20 సంవత్సరాలుగా ఉచిత అర్థశాస్త్ర శిక్షణ ద్వారా

# వేలాదిమంది జీవితాలల్లో వెలుగు నింపారు

### నూతన సిలబస్ ను అనుసరించి మాక్రో ఎకనామిక్స్ పుస్తకావిష్కరణ సభలో

### తెలంగాణ హైయెర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ వైస్ - చైర్మన్ ప్రొ. ఇటికాల పురుషోత్తం




సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 28....అర్థశాస్త్ర విభాగం అండ్ నల్లగొండ ఎకనామిక్స్ ఫోరం సంయుక్తంగా శుక్రవారం ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీ లోని రూమ్ నెంబర్ 133 లో సఫల విద్యార్థుల సంకల్ప సభ అనే పేరుతో నూతన పుస్తకావిష్కరణ కార్యక్రమాన్ని అసిస్టెంట్ ప్రొ, నల్గొండ ఎకనామిక్స్ ఫోరం ఉపాధ్యక్షులు డా. దుబ్బ రంజిత్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ హైయరి ఎడ్యుకేషన్ కౌన్సిల్ వైస్ చైర్మన్ ప్రొఫెసర్ ఇటికాల పురుషోత్తం మాట్లాడుతూ అక్కెనపల్లి మీనయ్య రిటైర్ అయిన తర్వాత కూడా విద్యార్థుల ప్రయోజనార్థం డబ్బు ధ్యాస లేకుండా విశేషమైన కృషి చేయడం ఆశ్చర్యకరమైన విషయమని తెలిపారు. మానవ విలువలు కనుమరుగవుతున్న ఈ తరుణంలో అక్కెనపల్లి వీరయ్య సార్ లాంటి విద్యా బోధన విధానం పలువురికి ఆదర్శం కావాలని హితువు పలికారు. ఆర్ట్స్ కాలేజ్ ప్రిన్సిపల్ ప్రొ. చింతకింది కాశీం మాట్లాడుతూ సోషల్ సైన్స్ లో మహారాణిగా వెలుగుందుతున్న అర్థశాస్త్రం నేడు దేశంలో పేదరికం, ఆర్థిక అసమానతలు, వనరుల పంపిణీ జాప్యపుస్థితిని దాటి సామాజిక అభివృద్ధి చేరుకోవడానికి చేయవలసిన ఆర్థిక సంస్కరణలపై లోతైన అధ్యయనాలు, పరిశోధనలు జరగాలని దానికి పునాదులుగా ఇలాంటి సభలు జరగాలని తెలిపారు. తెలంగాణ ఎకనామిక్ అసోసియేషన్ అధ్యక్షులు ప్రొ.ముత్యంరెడ్డి మాట్లాడుతూ నలగొండ ఎకనామిక్స్ ఫోరం పనితీరు అభినందనీయమని, కొరవడుతున్న అధ్యయన అభిలాషనేత నేటి విద్యార్థుల్లోకాన్ని పీడిస్తుందని అందువల్ల అధిక నైపుణ్యాలను రంగారించుకొని విద్యార్థి లోకానికి అర్థమయ్యే స్థితిలో ఆర్థిక విషయాలను చేర వేయడానికి మీనయ్య సార్ చూపుతున్న తరువాత హారతికి నంతలందరూ ముందుకు నడవాలని పిలుపునిచ్చారు. అర్థశాస్త్ర విభాగపు రిటైర్డ్ ప్రొఫెసర్ ఇంద్రకాంత్, రిటైర్డ్ ప్రొఫెసర్ శివారెడ్డి, ఆర్ట్స్ కాలేజ్ వైస్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కొండా నాగేశ్వర్, ఉస్మానియా యూనివర్సిటీ ఎస్సీ/ ఎస్టీ సెల్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఐ. డెజ్సి, అర్థశాస్త్ర విభాగపు చైర్మన్ బోర్డ్ ఆఫ్ స్టడీస్ ప్రొ. ఎం. రాములు మాట్లాడుతూ... మీనయ్య సార్ ఉచిత కోచింగ్ సేవల ద్వారా 42 మంది విద్యార్థులు నేడు యూనివర్సిటీలోకి ప్రవేశించడం అభినందనీయ మన్నారు. వారిని ప్రయోజకులుగా తీర్చిదిద్దేందుకు అందరం కంకణ భద్దులు అవుదామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్ది పీపుల్ ఫౌండేషన్ నాతి గణేష్, నాతి శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే నంద్యాల నర్సింహా రెడ్డి, విష్ణువర్ధన్, కాశినాదం, నల్లగొండ ఎకనామిక్స్ ఫోరం అసోసియేట్ ప్రెసిడెంట్ భాస్కర్ రెడ్డి, కార్యదర్శి సుల్తానా, బుగ్గ నరేందర్, దీపిక, ప్రవళిక, గోపి,-డాక్టర్ దుబ్బ రంజిత్, అసిస్టెంట్ ప్రొఫెసర్ (పి) నిజాం కాలేజ్, ఓయూ, నల్గొండ ఎకనామిక్స్ ఫారం, ఉపాధ్యక్షులు పాల్గొన్నారు.